

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతున్నా మేధావులు సైతం ఎందుకు మాట్లాడలేకపోతున్నారు? నా రాజకీయ జీవితంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి చూడలేదు. తప్పును తప్పు అని ఎత్తి చూపకపోతే... ప్రశ్నించకపోతే ఇబ్బందులు తప్పవు. మేధావులు తమ అనుభవాలను, ఆలోచనలను పంచుకోవాలి. వాటిని పరిగణలోకి తీసుకుని సుపరిపాలనపై టీడీపీ ఆలోచన చేస్తుంది. - నారా చంద్రబాబునాయుడు

**యువగళం పాదయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2509.8 కి.మీ.**

19-8-2023 నడిచిన దూరం: **13.3 కి.మీ.**

# ట్రెండ్ రివర్స్!

- నానా ఇక్కట్లు పడుతున్న రాష్ట్ర ప్రజలకు శుభవార్త
- పలు జిల్లాల్లో తెదేపా ప్రభంజనం
- పంచాయతీ ఉప ఎన్నికల్లో సానుభూతిని అధిగమించి సత్తా చాటిన తెలుగుదేశం
- వైసీపీ నుంచి పలు సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలను కైవసం చేసుకున్న తెదేపా
- పార్టీకి 80 శాతం పెరిగిన సర్పంచ్ లు , 140 శాతం పెరిగిన వార్డు మెంబర్లు
- పల్లెల్లో రెపరెపలాడిన తెలుగుదేశం జెండా
- పోటీ జరిగిన స్థానాల్లో అధికార మార్పిడికి భారీ సూచన
- పేదోడి తీర్పు.. జగన్ ఆగడాలు ఇకచాలు!
- గత 5 నెలల్లో రెండోసారి వెల్లడైన తీవ్ర జగన్ వ్యతిరేకత
- రానున్న ఎన్నికల్లో అధికారం చేపట్టే దిశగా దూసుకుపోతున్న తెదేపా



పంచాయతీ ఉప ఎన్నికల్లో శనివారంనాడు జరిగిన ఓట్ల లెక్కింపు ఫలితాల్లో రాష్ట్రంలో అధికార మార్పిడి తథ్యమని రుజువైంది. 64 సర్పంచ్ పదవులకు, 232 వార్డు మెంబర్లకు జరిగిన ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం తన హవా చూపింది. 2021లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో జగన్‌రెడ్డి ప్రభుత్వం, వైసీపీ నేతలు ఏ మేరకు అప్రజాస్వామికంగా వ్యవహరించి ప్రత్యర్థులపై దాడులు, అరాచకాలు, అక్రమాలతో పదవులు పొందారో శనివారం నాటి ఫలితాలు స్పష్టం చేశాయి.

2

## 2500 కి.మీ.ల మైలురాయి చేరుకున్న

# యువగళం!

- మంగళగిరి నియోజకవర్గంలో 20వేల ఇళ్ల నిర్మాణానికి హామీ
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో ముగిసిన యువగళం పాదయాత్ర
- ప్రకాశం బ్యారేజిపై పోటెత్తిన జనం... విజయవాడలో ప్రభంజనం




4


లోపలి పేజీల్లో..

గెలిచిన అభ్యర్థులకు చంద్రబాబు, అచ్చెన్నాయుడు అభినందనలు 2

పంచాయతీ ఉపఎన్నికల కోసం ఇంతగా దిగజారాలా : నిమ్మల 11

ఏ అర్హతలు లేని ధర్మారెడ్డికి టీటీడీలో అత్యున్నత స్థానమా: వర్ల 12

ఎన్నిక ఏదైనా గెలుపు కోసం అధికార దుర్వినియోగం, అడ్డదారులే: ఆనంద్‌బాబు 12

# ట్రెండ్ రివర్స్!



**పల్లెసీమల్లో కూడా తెలుగుదేశం హవా**

మొత్తం 66 పంచాయతీ సర్పంచులు, 1064 వార్డు మెంబర్ పదవులు ఖాళీ కాగా.. ఏకగ్రీవ ఎన్నికలు, కొన్ని స్థానాల్లో నామినేషన్లు వేయకపోవడం వలన 64 సర్పంచ్ పోస్టులకు, 232 వార్డు మెంబర్ పదవులకు శనివారంనాడు పోలింగ్ జరిగి అదే రోజు సాయంత్రానికి ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ ఎన్నికలు రాష్ట్రంలోని 25 జిల్లాల్లో 68 శాసనసభ నియోజకవర్గాల పరిధిలో జరిగాయి. ఈ ఫలితాలు రాష్ట్ర వ్యాప్తంగా జగన్ రెడ్డి ప్రభుత్వం పట్ల ఉన్న వ్యతిరేకతను మరోసారి స్పష్టం చేశాయి. గత మార్చి నెలలో రాష్ట్రంలోని 108 శాసనసభ నియోజకవర్గాల పరిధిలో మూడు ఉపాధ్యాయ శాసనమండలి స్థానాలకు జరిగిన పోటీలో విద్యావంతులు మూడు చోట్ల తెలుగుదేశానికి విజయాన్ని కట్టబెట్టి జగన్ ప్రభుత్వం పట్ల తమ నిరసనను భారీ స్థాయిలో తెలిపారు.

ఆ ఓటమికి కలవరపడిన జగన్ రెడ్డి శిబిరం.. మా ఓటర్లు విద్యావంతులు కాదు.. మా అసలైన సమర్థకులు పల్లెల్లో ఉన్నారు... సరైన సమయంలో మా సత్తా చూపుతామని జగన్ బృందగణం అనాడు స్పందించింది. దీనికి శనివారంనాడు వెల్లడైన ఫలితాల్లో పేదన్నలు, ఇతర గ్రామీణవాసులు అధికార పార్టీకి సరైన జవాబిచ్చారు. జగన్ రెడ్డి అగడాలను ఇక భరించలేము.. తెలుగుదేశమే మాకు బలమైన ఆశ అని వారి మనసులో మాటను బ్యాలెట్ ద్వారా వెల్లడించారు.

**ఉప ఎన్నికల్లో భారీగా లాభించిన తెదేపా**

సర్పంచ్ ఎన్నికల్లో తెలుగుదేశం తన సత్తా చాటి గతం కంటే భారీగా పుంజుకుంది. ఏకగ్రీవంగా సాధించిన స్థానాలతోపాటు శనివారంనాడు జరిగిన ఎన్నికల్లో గెలిచిన వాటితో కలిపి 11 జిల్లాల్లోని మొత్తం 66 సర్పంచ్ స్థానాల్లో 18ని కైవసం చేసుకుంది. 2021 పంచాయతీ ఎన్నికల్లో ఈ 66 స్థానాల్లో కేవలం 10 మాత్రమే గెలుచుకున్న తెదేపా ఈ ఉప ఎన్నికల్లో మరో 8 సర్పంచ్ పదవులను అదనంగా గెలుచుకొని 180 శాతం మేరకు సర్పంచ్ స్థానాల్లో పురోగతిని సాధించింది.

అదేవిధంగా వార్డు మెంబర్ పోటీలోనూ తెలుగుదేశం విజయదుందుభి మోగించింది. పోటీ జరిగిన 234 వార్డు మెంబర్ స్థానాల్లో 96 గెలుచుకొని అధికార వైసీపీని బాగా దెబ్బతీసింది. 2021 ఎన్నికల్లో తెదేపా ఈ 234 స్థానాల్లో కేవలం 40 చోట్ల మాత్రమే గెలవగా.. ఈ శనివారం నాటి ఎన్నికల్లో అదనంగా 56 స్థానాల్లో పచ్చజెండా ఎగురవేసి వైసీపీని దెబ్బతీసింది. వార్డు మెంబర్ల సంఖ్యను 240 శాతం తెదేపా పెంచుకోవడం గమనార్హం.

ఈ విధంగా అధికార వైసీపీ నుంచి భారీగా సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలను కైవసం చేసుకుని గత ట్రెండ్‌ను రివర్స్ చేసి రానున్న ఎన్నికల్లో తమదే అధికారమనే బలమైన సందేశాన్ని తెదేపా స్పష్టంగా ఇచ్చింది.

**పల్లెల్లో కుదేలైన జగన్ రెడ్డి పార్టీ**

బటన్ నొక్కుడు సంక్షేమం పేరుమీద కోట్లాది కోట్ల రూపాయలు పేదలకు.. ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు పంచుతున్నాము.. వారే మా నమ్మకం అంటూ ప్రగల్భాలు పలికే అధికార వైసీపీ ఫ్యూజులు శనివారంనాడు మాడిపోయాయి. గ్రామవాసులు జగన్ పార్టీ గాలి తీసేశారు.

గత పంచాయతీ ఎన్నికల్లో సాధించిన తమ విజయాలు సక్రమమైనవేనని నిరూపించటానికి ఈ ఉప ఎన్నికల్లో తిరిగి అరాచకాలు, అక్రమాలకు పాల్పడినా ప్రజల ఆగ్రహం ముందు అధికార పార్టీ తలవంచాల్సివచ్చింది.

9 సర్పంచ్ పదవులను, 54 వార్డు పదవులను కోల్పోయి.. తాము నిరంతర పతనావస్థలో ఉన్నామని జగన్ శిబిరం స్పష్టంగా తెలుసుకున్నారు. శాసనమండలి ఎన్నికల్లో వచ్చిన ఫలితమే తిరిగి శనివారంనాడు పంచాయతీ ఎన్నికల్లో కూడా పునరావృతం కావడంతో అధికార వైసీపీకి షాక్ తగిలింది.

**సానుభూతిని అధిగమించి తెదేపా విజయ దుందుభి**

2021 పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులుగా ఎన్నికైనవారు మరణించడంతో ఈ ఉప ఎన్నికలు జరిగాయి. సిట్టింగ్ మెంబర్లు మరణిస్తే వారి పార్టీ అభ్యర్థులకు సహజంగా ఓటర్ల సానుభూతి ఉంటుంది. దాన్ని అధిగమించి పలుచోట్ల తెదేపా అభ్యర్థులు విజయం సాధించటం విశేషం.

వైసీపీ వారు సర్పంచ్ లుగా ఉన్న పలుచోట్ల వార్డు మెంబర్లకు ఎన్నికలు జరిగాయి. కొత్తగా ఎన్నికయ్యే వార్డు మెంబరు ఏ పార్టీకి చెందినా.. ప్రజల చేత నేరుగా ఎన్నుకోబడ్డ సర్పంచ్ పదవికి ముప్పు ఉండదు. కానీ.. అట్టి పలుచోట్ల వైసీపీ వార్డు మెంబర్ అభ్యర్థులను ఓడించి తెదేపా అభ్యర్థులు విజయం సాధించటం మరో విశేషం. ఇది జగన్ రెడ్డి ప్రభుత్వం పట్ల ఏర్పడిన ప్రజా వ్యతిరేకతకు నిదర్శనమని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం.

**భారీ విజయాలు**

శనివారం నాడు తెదేపా గెలిచిన 11 సర్పంచ్ స్థానాల్లో 10 చోట్ల 70 శాతానికి పైగా ఓట్లను పొంది హవా చూపించి, వైసీపీని ఖంగు తినిపించింది.

**అత్యధిక ఓట్లు సాధించిన సర్పంచ్ స్థానాలు:**

1. లింగరాజు అగ్రహారం (ఉదయగిరి నియోజకవర్గం, నెల్లూరు జిల్లా) - 85.64 శాతం
2. బొప్పడం (అముదాలవలస, శ్రీకాకుళం జిల్లా) -83.55 శాతం
3. మున్నంగివారిపాలెం (వేమూరు, బాపట్ల జిల్లా) - 83.40శాతం
4. జంగంపల్లి (సింగనమల, అనంతపురం జిల్లా) - 82.99 శాతం
5. బుర్రిపాలెం (తెనాలి, గుంటూరు జిల్లా) - 77.45 శాతం
6. కావలిపురం (తణుకు, నర్సాపురం జిల్లా) - 77.29 శాతం
7. కోరుప్రోలు (పాయకరావుపేట, అనకాపల్లి జిల్లా) - 74.16 శాతం
8. లక్ష్మీపేట (రాజాం, విజయనగరం జిల్లా) - 72.87 శాతం
9. జార్జిపేట (ముమ్మిడివరం, అమలాపురం జిల్లా) - 72.18 శాతం
10. శోభకోట (అరకు వ్యాలి, అరకుజిల్లా) - 70.77 శాతం

తెలుగుదేశం గెలిచిన సర్పంచ్ స్థానాల్లో 1,787 ఓట్ల అత్యధిక మెజార్టీతో బుర్రిపాలెం (తెనాలి నియోజకవర్గం) స్థానం కైవసం చేసుకుంది.

**జిల్లాలవారీగా తెదేపా అత్యధికంగా గెలుచుకున్న వార్డులు**

వార్డు మెంబర్ ఎన్నికల్లో తెదేపా అత్యధికంగా 10 స్థానాలను గెలుచుకుంది. బాపట్ల, హిందూపూర్ జిల్లాలో 7, ఒంగోలు, నరసరావుపేట జిల్లాలో ఆరేసి, అనంతపురం, నరసాపురం, నెల్లూరు జిల్లాల్లో 5 చొప్పున, అరకు, మచిలీపట్నం, గుంటూరు, కర్నూలు జిల్లాల్లో 4 చొప్పున, శ్రీకాకుళం, కాకినాడ, రాజమండ్రి జిల్లాల్లో 3 చొప్పున తెదేపా వార్డు మెంబర్లు గెలిచారు.

# వైసీపీ ప్రజల మద్దతు కోల్పోతోంది

**పంచాయతీ ఉప ఎన్నికల్లో టీడీపీ విజయంపై పార్టీ అధినేత చంద్రబాబు హర్షం**

**గెలిచిన అభ్యర్థులు, నాయకులకు అభినందనలు**

అమరావతి: రాష్ట్రంలో జరిగిన పంచాయతీ ఉప ఎన్నికల్లో టీడీపీ విజయంపై పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించిన సర్పంచ్‌లు, వార్డు మెంబర్లను చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా అభినందించారు. గతంలో వైసీపీ చేతిలో ఉన్న ఈ స్థానాలను... ఉపఎన్నికల్లో టీడీపీ కైవసం చేసుకోవడం శుభ పరిణామం అని చంద్రబాబు అన్నారు. వైసీపీ ప్రభుత్వం రోజురోజుకూ ప్రజల మద్దతు కోల్పోతోందని... అందుకే ఏ ఎన్నికలు వచ్చినా ప్రజలు చైతన్యంతో వైసీపీని ఓడించి...తెలుగుదేశం పార్టీని గెలిపిస్తున్నారని చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియలో కూడా కొన్ని చోట్ల పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా, వైసీపీ అక్రమాలకు తెగబడినా..అన్నింటినీ ఎదిరించి మరీ టీడీపీ అభ్యర్థులు గెలుపు సాధించారని చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకోసం పని చేసిన కార్యకర్తలు, నాయకుల పనితీరును చంద్రబాబు నాయుడు ప్రశంసించారు.

## వైసీపీ అరాచకాలను అడ్డుకుని పంచాయతీల్లో టీడీపీ గెలుపు

**రానున్న ఎన్నికల కురుక్షేత్రంలోనూ ఘన విజయం ఖాయం**

**- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు**



అమరావతి: జగన్మోహన్ రెడ్డి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్న విషయం పంచాయతీ ఉప ఎన్నికల ఫలితాల ద్వారా బట్టబయలైందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. వైసీపీ నేతల అరాచకాలు, అధికార గణాన్ని అడ్డుపెట్టుకుని అనేక ప్రతిబంధకాలు సృష్టించినా టీడీపీ అభ్యర్థులు మొక్కవోని ధైర్యంతో పోరాడి విజయం సాధించారని శనివారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి అరాచక, అవినీతి, రైతు వ్యతిరేక విధానాలకు, బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసినందుకు ఓటు ద్వారా ప్రజలు వైసీపీపై వేటు వేశారు. తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థులకు అండగా నిలబడ్డ అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. రానున్న ఎన్నికల కురుక్షేత్ర సంగ్రామంలో కూడా రెట్టింపు ఉత్సాహంతో, మొక్కవోని ధైర్యంతో, ఈ అరాచక పాలనపై పోరాడి తెలుగుదేశం పార్టీ విజయం సాధించి నారా చంద్రబాబు నాయుడుని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం. ప్రజా సేవలో పునీతులమవుదామని అచ్చెన్నాయుడు పిలుపు ఇచ్చారు.

# చంద్రబాబుతో యార్లగడ్డ భేటీ ఖరారు

**నేడు హైదరాబాద్‌లో సమావేశం**



అమరావతి: కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలో గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన యార్లగడ్డ వెంకట్రావు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి టీడీపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఆదివారం నాడు చంద్రబాబుతో యార్లగడ్డ వెంకట్రావు భేటీ కాబోతున్నారు. ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని బాబు నివాసంలో ఆయన భేటీ కాబోతున్నారు. ఈ భేటీ నేపథ్యంలో తన ముఖ్య అనుచరులతో కలిసి యార్లగడ్డ హైదరాబాద్ చేరుకున్నారు. ఈ నెల 22న గన్నవరంలో జరగబోయే యువనేత నారా లోకేష్ భారీ బహిరంగ సభలో యార్లగడ్డ టీడీపీ కండువా కప్పుకోబోతున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సభలో యార్లగడ్డ పార్టీలో చేరుతారా లేకుంటే.. భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి చంద్రబాబునే ఆహ్వానించబోతున్నారా.. అనేదానిపై ఆదివారం భేటీతో స్పష్టత వస్తుందని యార్లగడ్డ ముఖ్య అనుచరులు చెబుతున్నారు. కాగా.. ఇప్పటికే తాను టీడీపీలో చేరబోతున్నట్లు అధికారికంగా యార్లగడ్డ ప్రకటించారు కూడా. రాజీనామా తర్వాత చంద్రబాబు పిలుపు కోసం ఆయన వేచి చూస్తున్నారు. బాబు నుంచి కబురు రానే వచ్చింది. టీడీపీలో చేరితే వంశీపై పోటీచేసేది ఈయనేనని.. ఇందుకు చంద్రబాబు సమ్మతంగానే ఉన్నారని రెండ్రోజులుగా వార్తలు గుప్పుమంటున్నాయి. భేటీలో ఏం చర్చిస్తారు..? చేరిక తర్వాత పరిస్థితేంటి..? అనేది తెలియాల్సి ఉంది.

వ్యాపారరీత్యా అమెరికాలో స్థిరపడిన యార్లగడ్డ వెంకట్రావు అక్కడ పౌరసత్వాన్ని కూడా కాదనుకుని రాజకీయాలపై ఆసక్తితో సొంత జిల్లాకు వచ్చారు. వెంకట్రావు స్వగ్రామం పమిడిముక్కల మండలం పెనుమత్స. రాజకీయాలపై ఆసక్తితో 2014లో పెనమలూరు నియోజకవర్గ కేంద్రంగా సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 2019లో పెనమలూరు నుంచి వైసీపీ టికెట్ ఆశించిన వెంకట్రావు అధిష్ఠానం ఆదేశాల మేరకు గన్నవరం నుంచి బరిలోకి దిగాల్సి వచ్చింది. ఆ ఎన్నికల్లో ప్రత్యర్థి వంశీ చేతిలో సుమారు 300 ఓట్ల స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. తొలి నుంచీ వంశీ అంటే ఉప్పు నిప్పుగా ఉండే వెంకట్రావు ఎన్నికల తర్వాత జరిగిన పరిణామాలను జీర్ణించుకోలేకపోయారు. వంశీ వైసీపీ పంచన చేరడం 2024లోనూ ఆయనకే వైసీపీ టికెట్ ఇస్తామని జగన్ హామీ ఇవ్వడంతో వెంకట్రావు పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ వచ్చారు. ఎంతకాలం వేచి చూసినా వైసీపీ నుంచి సానుకూల సంకేతాలు లేకపోవడం.. పోతే పో.. అన్నట్లు నేతలు వ్యాఖ్యలు చేయడంతో మనస్తాపానికి గురైన వెంకట్రావు ఎట్టకేలకు వైసీపీకి గుడ్‌బై చెప్పారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేయాలన్న తన ఆశను అధినేత చంద్రబాబుకు మీడియా ముఖంగా తెలియజేశారు. దీంతో రానున్న రోజుల్లో గన్నవరం రాజకీయాలు మరింత రక్తికట్టనున్నాయి. యార్లగడ్డకు టీడీపీ టికెట్ ఇస్తే 2019లో పోటీ పడిన ప్రత్యర్థులైతే మళ్లీ బరిలో నిలిచే అవకాశాలు ఉన్నాయి. ఏం జరుగుతుందో చూడాలి మరి.

# 2500 కి.మీ.ల మైలురాయి చేరుకున్న యువగళం!

- **మంగళగిరి నియోజకవర్గంలో 20వేల ఇళ్ల నిర్మాణానికి హామీ**
- **ఉమ్మడి గుంటూరు జిల్లాలో ముగిసిన యువగళం పాదయాత్ర**
- **ప్రకాశం బ్యారేజిపై పోటెత్తిన జనం... విజయవాడలో ప్రభంజనం**

రాష్ట్రంలో అరాచకపాలనపై సమరభేరి మోగిస్తూ 5కోట్ల ప్రజల జనగళమే యువగళమై సాగుతున్న చారిత్రాత్మక యువగళం పాదయాత్ర 188వ రోజు మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో 2500 కి.మీ.ల మైలురాయి చేరుకుంది.

ఈ సందర్భంగా అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో ఇళ్లులేని 20వేల మంది నిరుపేదలకు ఇళ్లు నిర్మిస్తానని హామీ ఇస్తూ యువనేత లోకేష్ శిలాఫలకం ఆవిష్కరించారు. దీంతోపాటు అసైన్డ్, కొండ, వాగు, అటవీ, రైల్వే ఇతర భూముల్లో నివసిస్తున్న పేదల ఇళ్లను క్రమబద్ధీకరించి పట్టాలు అందజేస్తానని మాటఇచ్చారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం వద్దనుంచి ప్రారంభమైన లోకేష్ పాదయాత్రకు కనీవినీ ఎరుగని రీతిలో స్పందన లభించింది. కొండవీటి వాగు వద్ద లోకేష్‌కు బోట్ అసోసియేషన్ ప్రతినిధులు యువగళం జెండాలతో కృష్ణా నదిలో బోట్లపై స్వాగతం పలికారు. వైసీపీ ప్రభుత్వంలో తాము నష్టపోయిన తీరును వివరిస్తూ వినూత్న గజమాలను ఏర్పాటు చేశారు. తమకు పూర్వవైభవం తీసుకొచ్చే చర్యలు తీసుకోవాలంటూ కృష్ణానదిలో పడవలను ప్రదర్శించారు. యువగళం పాదయాత్ర గుంటూరు జిల్లా నుంచి ప్రకాశం బ్యారేజీపై గుండా ఉమ్మడి కృష్ణాజిల్లాలోకి ప్రవేశించే సమయంలో భారీగా ప్రజలు హాజరయ్యారు. విజయవాడ ప్రజలు యువనేతకు బ్రహ్మరథం పట్టారు. ఉమ్మడి గుంటూరు జిల్లా నేతలు యువనేతకు వీడ్కోలు పలకగా, విజయవాడ నాయకులు ఘనస్వాగతం పలికారు. పసుపుజెండాలు, యువగళం బెలూన్లతో యువనేతన స్వాగతించారు.

భారీగా తరలివచ్చిన ప్రజలతో ప్రకాశం బ్యారేజీ పరిసరాలు జనసంద్రంగా మారాయి. పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆనందోత్సాహాల నడుమ కేరింతలు కొడుతూ యువనేతను స్వాగతించారు. బాణాసంచా మోతలు, నినాదాలతో హోరెత్తుతున్న ప్రకాశం బ్యారేజీ పరిసరాలు హోరెత్తాయి. అనంతరం పశ్చిమ నియోజకవర్గంలోని వన్‌టౌన్‌లోకి యువగళం పాదయాత్ర ప్రవేశించింది. పార్టీ నేతలు కేశినేని చిన్ని, మాజీ ఎమ్మెల్యేలు బోండా ఉమ, జలీల్ ఖాన్, మాజీ ఎమ్మెల్సీ బుద్దావెంకన్న, టీడీపీ వాణిజ్యవిభాగం నేత డూండీ రాకేష్ నేతృత్వంలో యువనేతకు




ఘనస్వాగతం లభించింది. భారీ గజమాలలు, పూలవర్షంతో యువనేతను ముంచెత్తారు. విజయవాడలో వంగవీటి రాధాకృష్ణ, గద్దె రామ్మోహన్ రావు, గద్దే అనూరాధ తదితరులు యువనేతను స్వాగతించారు. 188వరోజు యువనేత లోకేష్ 13.3 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటి వరకు యువగళం పాదయాత్ర 2509.8 కి.మీ.ల మేర పూర్తయింది.




















# యువనేత లోకేష్ సెల్ఫీ చాలెంజ్‌లు



## ప్రజావేదిక శిథిలాలే సైకోపాలనకు సమాధిరాళ్లు!

జగన్ సైకోయిజానికి ప్రత్యక్షసాక్షి ఉండవల్లిలోని ప్రజావేదిక. అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో 2019 జూన్ 25న మొదలైన కూల్చివేతల పర్వం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. 51 నెలల రాక్షస పాలనలో గూడు కోల్పోయిన లక్షలాది పేదల కన్నీరు దావానలంగా మారుతోంది. ఏ విధ్వంసంతో నువ్వు పాలన ప్రారంభించావో అక్కడి నుంచే నీ పతనం ప్రారంభం కాబోతోంది... ఈ ప్రజావేదిక శిథిలాలే మరో 9 నెలల్లో నీ అరాచక ప్రభుత్వానికి సమాధిరాళ్లు కాబోతున్నాయి... రాసి పెట్టుకో జగన్మోహన్ రెడ్డీ?!

## దార్శనికుడి ముందుచూపు... కొండవీటివాగు ఎత్తిపోతల!



దార్శనిదుకు చంద్రబాబునాయుడు ముందుచూపునకు నిదర్శనం కొండవీటివాగు ఎత్తిపోతల పథకం. రాజధాని ప్రాంతంలో కొండవీటి వాగు ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.222 కోట్లతో ఈ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు.

రికార్డు సమయంలో కేవలం 18నెలల్లో పూర్తిచేసి 2018 సెప్టెంబర్ 16న రాష్ట్రప్రజలకు అంకితం చేశారు. ఒకేరోజు ఒక టీఎంసీ నీళ్లు వచ్చినా సమర్థవంతంగా వరదను నివారించే విధంగా ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. దివాలాకోరు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ప్రధాన ప్రాజెక్టుల గేట్లకు గ్రీజు పెట్టలేక రైతాంగాన్ని వరదల్లో ముంచెత్తుతున్నాడు.

## మైనారిటీల ఆస్తులపై తప్ప... సంక్షేమంపై శ్రద్ధ ఏది జగన్?!



ఇది విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని జన్నతుల్ భఖీ ఖబరస్థాన్. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 1.33కోట్లతో దీనిని ఏర్పాటుచేశాం. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్మశానవాటికల్లో సౌకర్యాలు కల్పించకపోగా వాటిని సైతం వదలకుండా వైసీపీ దొంగలు కబ్జాపెడుతున్నారు. గత నాలుగేళ్లలో వేలకోట్ల రూపాయల విలువైన వక్ఫ్ ఆస్తులు కబ్జాకు గురయ్యాయి.

నర్సరావుపేటలో మసీదు ఆస్తుల పరిరక్షణకోసం పోరాడిన ఇబ్రహీంను నడిరోడ్డుపై నరికిచంపారు. జగన్ అండ్ కో కు మైనారిటీల ఆస్తులు,ఓట్లపై తప్ప వారి సంక్షేమంపై శ్రద్ధలేదనడానికి ఇంతకంటే ఏం నిదర్శనం కావాలి?!











# టీడీపీ పాలనలో మంచి గౌరవం: విజయవాడ ఆర్యవైశ్యులు



విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వన్‌టౌన్ వినాయక గుడి వద్ద ఆర్యవైశ్య సామాజికవర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. టీడీపీ పాలనలో ఆర్యవైశ్యులకు దక్కిన గౌరవం, అందిన అవకాశాలు మరువలేనివి. ఎన్నికల్లో సీట్లు, నామినేటెడ్ పదవులు, వివిధ స్థానాల్లో పదవులు ఇచ్చి ప్రోత్సహించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ పెట్టి నిధులు కేటాయించిన ఘనత చంద్రబాబుది. వైసీపీ అధికారంలోకి వచ్చాక మా కార్పొరేషన్‌కు నిధులు కేటాయించలేదు. మీరు అధికారంలోకి వచ్చాక జనాభా దామాషా ప్రకారం మాకు నిధులు కేటాయించాలి.

నామినేటెడ్ పదవుల్లో దామాషా ప్రకారం అవకాశాలివ్వాలి. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సీటును ఆర్యవైశ్యులకు కేటాయించాలి. మంత్రివర్గంలో, పార్టీ పదవుల్లో తగిన ప్రాధాన్యతనివ్వాలి.

**వ్యాపారాలను ప్రోత్సహిస్తాం, రాజకీయంగా అవకాశాలు కల్పిస్తాం**

జగన్మోహన్‌రెడ్డి జె-ట్యాక్స్ విధానాల కారణంగా ఆర్యవైశ్యుల వ్యాపారాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రకరకాల పన్నులతోపాటు జె-ట్యాక్స్ కోసం వ్యాపారులను వేధింపులకు గురిచేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం అక్రమాలను ప్రశ్నించిన వ్యాపార ప్రముఖులపై దాడులు, హత్యలకు పాల్పడుతున్నారు. ఒంగోలులో సుబ్బారావు గుప్తాపై గంజాయి కేసు బనాయించి జైలులో పెట్టారు. నంద్యాల మండీ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరువీధి వెంకటసుబ్బయ్య కిరాతకంగా చంపిన రౌడీలు దర్జాగా రోడ్లపై తిరుగుతున్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్యవైశ్యులు స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పిస్తాం. అనవసరమైన పన్నుల భారాన్ని తగ్గించి వ్యాపారాలను ప్రోత్సహిస్తాం. ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి, చిరువ్యాపారులకు సబ్సిడీరుణాలు అందజేస్తాం. ఆర్యవైశ్యులకు రాజకీయంగా అవకాశాలు కల్పిస్తాం.

## నాలుగేళ్లయినా బిల్లులు రావటం లేదు:

### బుక్ పబ్లిషర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం బీసెంట్ రోడ్డులో విజయవాడ బుక్ పబ్లిషర్స్ అసోసియేషన్ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మేం 13ఏళ్లుగా విజయ టాకీస్ సెంటర్ వద్ద బుక్ షాపులు నిర్వహిస్తున్నాం. కరోనా సమయంలో మేం చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ప్రభుత్వం తాలూకు ప్రచురించిన పుస్తకాలకు బిల్లులు రావడం లేదు. 4ఏళ్లు పూర్తైనా బిల్లులు విడుదల చేయడం లేదు. పైగా మేం దొంగ పుస్తకాలు అమ్ముతున్నామని ఇబ్బందులు పెడుతున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యల్ని పరిష్కరించాలి.

**పెండింగ్ బిల్లులను క్లియర్ చేస్తాం**

కరోనా వైరస్ కంటే జగనోరా వైరస్ తోనే అన్నిరకాల వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారు. ప్రచురించిన పుస్తకాలకు డబ్బులివ్వకపోగా, తిరిగి పబ్లిషర్లను వేధించడం దుర్మార్గం. టీడీపీ అధికారంలోకి వచ్చాక పెండింగ్ బిల్లులను క్లియర్ చేస్తాం.బుక్ పబ్లిషర్ల సేవలను మరింత సమర్థవంతంగా వినియోగించుకుంటాం.

## పరిస్థితులు దుర్భరంగా మారాయి:

### ముఠా వర్కర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

విజయవాడ కాశేశ్వరరరావు మార్కెట్ క్లాత్ ముఠావర్కర్స్ అసోసియేషన్ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మేం 40ఏళ్లుగా విజయవాడ వస్త్రలత సముదాయంలో ముఠా కార్మికులుగా ఉన్నాం. టీడీపీ పాలన వరకు మేం ఎలాంటి ఇబ్బందులు చవిచూడలేదు. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్ల కాలంలో మా పరిస్థితులు దుర్భరంగా మారాయి. కుటుంబాన్ని పోషించుకోవడమే కష్టతరంగా మారింది. నిత్యావసరాలు, కరెంటు బిల్లులు, ఇతర చార్జీలు, గ్యాస్ ధరలు, పన్నులు పెంచేశారు. మాలాంటి హమాలీలు బతుకుబండి లాగడం ఇబ్బందిగా మారింది. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యల్ని పరిష్కరించాలి.

**అధికారంలోకి వచ్చాక ఉపశమనం కలిగిస్తాం**

నాలుగేళ్ల సైకోపాలనలో పేదవాళ్ల బ్రతుకులు ఛిద్రమయ్యాయి. పేదవాడినని చెప్పుకునే ముఖ్యమంత్రి జగన్ అన్న క్యాంటీన్లు రద్దుచేసి పేదోళ్ల నోటికాడ కూడు తీసేశాడు. ఇంటిపన్నులు, కరెంటు బిల్లులు, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేదవాడి బతుకును ఛిద్రంచేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే ప్రజలపై మోపిన అన్నిరకాల భారాలను సమీక్షించి ప్రజలకు ఉపశమనం కలిగిస్తాం. అన్న క్యాంటీన్లను పునరిద్ధించి పేదవాళ్ల ఆకలి తీరుస్తాం. ముఠా కార్మికులకు చంద్రన్న బీమా పథకాన్ని వర్తింపజేస్తాం.



## ప్రొవిజన్ కాలం ముగిసినా రెగ్యులర్ చేయలేదు:

### ఎలక్ట్రికల్ వర్కర్స్ ప్రతినిధులు

విజయవాడ రైల్వేస్టేషన్ వద్ద ఎలక్ట్రికల్ వర్కర్లు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 7,895మంది గ్రేడ్-2 జూనియర్ లైన్‌మెన్లుగా 2019 అక్టోబర్‌లో విధుల్లో చేరాం. 2 సంవత్సరాలు ప్రొవిజన్ కాలం ముగిసినా మమ్మల్ని రెగ్యులర్ చేయలేదు. తాజాగా ధర్నా చేయడంతో మా రెగ్యులేషన్ ఆర్డర్ ఇచ్చి, అందులో కొత్త సర్వీస్ రెగ్యులేషన్స్ ఉంటాయని పేర్కొన్నారు. దీనివల్ల మాకు తీవ్రంగా నష్టం కలుగుతుంది. ఒకవైపు డిపార్ట్ మెంట్ పనులు, మరోవైపు సచివాలయం పనులు చేస్తూ అలసిపోతున్నాం. మాకు సచివాలయం పేస్కేల్ అడాప్ట్ చేశారు.

కానీ డిపార్ట్‌మెంట్ హైరిస్క్ పనులన్నీ మాతోనే చేయిస్తున్నారు.2019 నుండి నేటికి 129మంది చనిపోయారు. 250 మంది గాయపడ్డారు. మేము సచివాలయం ఉద్యోగులమా? డిపార్ట్‌మెంట్ ఉద్యోగులమా నిర్ణయించాలి. సచివాలయ ఉద్యోగులుగా పరిగణిస్తూ ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5 వరకే పని చేయించాలి. డిపార్ట్‌మెంట్ ఉద్యోగులమైతే లైన్‌మెన్లకు ఇచ్చే పే స్కేలు, అల వెన్సును మాకు అడాప్ట్ చేయాలి. మాకు రాష్ట్ర ఖజానా నుండి జీతాన్ని ఇప్పించేలా చర్యలు తీసుకోవాలి.

**టీడీపీ ప్రభుత్వం వచ్చాక సమస్యలను పరిష్కరిస్తాం**

మాటతప్పడం, మడమతిప్పడం జగన్మోహన్ రెడ్డికి వెన్నతోపెట్టిన విద్య. తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడే ఉద్యోగులపై జగన్ ప్రభుత్వం ఇదివరకెన్నడూ లేనివిధంగా అణచివేత చర్యలకు పాల్పడుతోంది. జూనియర్ లైన్‌మెన్ల సమస్యలకు సంబంధించి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం. వారు పరిష్కరించకపోతే టీడీపీ ప్రభుత్వం వచ్చాక సమస్యలను పరిష్కరిస్తాం. పేస్కేల్స్ విషయంలో ఎలక్ట్రికల్ ఉద్యోగులకు న్యాయం చేస్తాం.

## ఇన్సూరెన్స్, బ్యాంక్ చలానాల భారాన్ని తగ్గించాలి: ఆటోవర్కర్స్ ప్రతినిధులు

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం స్వర్ణ ప్యాలెస్ వద్ద ఆటోవర్కర్స్ యూనియన్ ప్రతినిధులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆటో ఇన్సూరెన్స్, బ్యాంక్ చలానాల భారాన్ని తగ్గించాలి. కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలి. అర్హులైన పేద కార్మికులందరికీ ఇళ్లు ఇప్పించాలి. ఆటోలకు స్టాండ్లు ఏర్పాటుచేసి, పార్కింగ్ సదుపాయం కల్పించాలి. కార్మికులకు ప్రమాదబీమా సాయం పెంచాలి. భవన నిర్మాణ కార్మికుల మాదిరిగా పనిముట్లు ఉచితంగా అందించాలి. ఆటో కావాల్సిన వారికి బ్యాంకు లోన్లు సబ్సిడీపై అందించాలి.

**ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తాం**

జగన్ ప్రభుత్వం చీటికీమాటికి ఆటోకార్మికులపై ఫైన్లువేస్తూ కార్మికుల రక్తమాంసాలు పీల్చేస్తోంది. అధికారంలోకి వచ్చినవెంటనే ఆటోడ్రైవర్ల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటుచేస్తాం.ఆటో కార్మికుల కోసం త్రాగునీరు, టాయిలెట్ లాంటి మౌలికవసతులతో ఆటోస్టాండ్స్ ఏర్పాటుచేస్తాం.



ప్రమాద బీమా,హెల్త్ ఇన్స్యూరెన్స్, ఆటో ఇన్స్యూరెన్స్ అన్ని బోర్డుద్వారా తక్కువ ధరకు అందిస్తాం. ఆటో కార్మికులకు పోలీసుల వేధింపులు లేకుండాచేస్తాం.సబ్సిడీతో ఎలక్ట్రిక్‌ఆటోలు అందజేస్తాం. ఆటోస్టాండ్స్‌లోనే ఛార్జింగ్ పెట్టుకునే విధంగాఛార్జింగ్ పాయింట్స్ ఏర్పాటుచేస్తాం. ప్రమాదంలో మరణించిన కార్మికులకు టుంబాలను చంద్రన్నబీమా ద్వారా ఆదుకుంటాం.

## మా సమస్యల్ని పరిష్కరించాలి: ముస్లిం సామాజికవర్గీయులు

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం విజయటాకీస్ వద్ద ముస్లిం సామాజికవర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.పేద ముస్లింలకు మైనారిటీ కార్పొరేషన్ ద్వారా పూచీకత్తు లేకుండా లక్షరూపాయలు రుణం ఇప్పించాలి. దుల్హాన్ పథకం ద్వారా పేద ముస్లింలకు లక్ష రూపాయల ఆర్థికసాయం అందించాలి. ఈ ప్రభుత్వం వచ్చాక ఆపేసిన దుకాన్ - మకాన్, విదేశీవిద్య పథకాలను పునరుద్ధరించాలి. వక్ఫ్ బోర్డు ఆస్తులను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుని, తిరిగి అప్పగించాలి. రంజాన్ మాసంలో మసీదుల మరమ్మతులకు నిధులు ఇవ్వాలి. ఇమామ్, మౌజన్‌లకు ఇచ్చే వేతనాలను పెంచాలి. ఖబరస్తాన్ ప్రహరీలకు నిధులు ఏర్పాటు చేయాలి. ప్రతి నియోజకవర్గంలో షాదీఖానాలు ఏర్పాటు చేయాలి. రంజాన్ తోఫా పథకాన్ని పునరుద్ధరించాలి. అరండల్ పేటలో లైబ్రరీకి అనుబంధంగా ఉన్న షాదీఖానా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. షాదీఖానాకు స్థలం సరిపోవడం లేదు..మరో 200గజాల స్థలం ఇప్పించాలి. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యల్ని పరిష్కరించాలి.

**మైనారిటీ సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం**

ముస్లిం మైనారిటీల ఆస్తులపై తప్ప వారి సంక్షేమంపై జగన్మోహన్ రెడ్డికి శ్రద్ధలేదు.వేలకోట్లరూపాయల వక్ఫ్ బోర్డు ఆస్తులను జగన్ అండ్ కో అడ్డగోలుగా దోచుకున్నారు. నర్సరావుపేట మసీదు ఆస్తుల పరిరక్షణ కోసం పోరాడిన ఇబ్రహీంను నడిరోడ్డుపై నరికిచంపారు.మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు రూ.5,400కోట్లను దారిమళ్లించి తీరని ద్రోహం చేశాడు.

అధికారంలోకి వచ్చాక గతంలో అమలుచేసిన మైనారిటీ సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటాం.దుల్హాన్ పథకాన్ని ఎటువంటి కొర్రీలు లేకుండా పేద ముస్లిలందరికీ వర్తింపజేస్తాం.షాదీఖానాలు, మసీదుల అభివృద్ధి, ఖబరిస్థాన్ ల ప్రహరీగోడల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

# బ్రాహ్మణ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసిన వైసీపీ: బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కొత్తవంతెన సెంటర్‌లో బ్రాహ్మణ సామాజికవర్గ ప్రతినిధులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో సుమారు 40వేల మంది బ్రాహ్మణ కుటుంబాలున్నాయి. టీడీపీ పాలనలో బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా మాకు పథకాలు అమలు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక బ్రాహ్మణ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారు. మీరు అధికారంలోకి వచ్చాక బ్రాహ్మణ కార్పొరేషన్‌కు నిధులిచ్చి బలోపేతం చేయాలి. మానియోజకవర్గంలో బ్రాహ్మణులకు ప్రత్యేకంగా కర్మకాండల భవనం నిర్మించాలి. దేవాలయాల్లో అర్చకులకు గౌరవ జీతభత్యాలు చెల్లించాలి. దేవాలయ ఆస్తులను పరిరక్షించాలి. బ్రాహ్మణ కుటుంబాల్లో ఒంటరిమహిళలను ఆదుకోవాలి. బ్రాహ్మణులకు రాజకీయంగా తగు ప్రాధాన్యత కల్పించాలి.

**బ్రాహ్మణ కార్పొరేషన్‌ని మరింత బలోపేతం చేస్తాం**

జగన్మోహన్‌రెడ్డి పాలనలో బ్రాహ్మణులపై కూడా వైసీపీ ముష్కరమూకలు పేట్రేగిపోతున్నాయి. ఇటీవల భీమవరంలో వైసీపీ నాయకుడు యుగంధర్ పురోహితుడిపై దాడిచేసి యజ్ఞోపవీతాన్ని తెంచేశాడు. గత టీడీపీ ప్రభుత్వం కార్పొరేషన్ ద్వారా 5 ఏళ్లలో బ్రాహ్మణుల సంక్షేమానికి రూ.285 కోట్లు ఖర్చు చేసాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అపర కర్మలు నిర్వహించుకోవడం కోసం ప్రత్యేకభవనాలు నిర్మిస్తాం. గతంలో స్వయం ఉపాధికి నాలుగు లక్షల వరకూ 50 శాతం సబ్సిడీతో రుణాలు ఇచ్చాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బ్రాహ్మణ కార్పొరేషన్‌ని మరింత బలోపేతం చేస్తాం. బ్రాహ్మణులని పేదరికం నుండి బయటకు తీసుకురావడానికి కృషి చేస్తాం. బ్రాహ్మణ ఆడ బిడ్డల పెళ్లికి ప్రభుత్వం నుండి సహాయంతో పాటు కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేస్తాం. అర్చకులకు గుర్తింపు కార్డులు, గౌరవ వేతనం, గౌరవం ఇస్తాం. బ్రాహ్మణులకు రాజకీయంగా అవకాశాలు కల్పిస్తాం.





# ప్రభుత్వం నుండి గుర్తింపు దక్కటం లేదు:

## ఆర్ఎంపీ అసోసియేషన్ ప్రతినిధులు

విజయవాడ సీతారాంపురం సిగ్నల్ జంక్షన్‌లో ఆర్ఎంపీ వైద్యుల సంక్షేమ సంఘం ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాలుగా గ్రామీణ పేదలకు ప్రాథమిక వైద్యం అందిస్తున్నాం. నేటికీ మాకు ప్రభుత్వం నుండి గుర్తింపు దక్కలేదు. ప్రభుత్వాలను అడుగుతున్నా మా విజ్ఞప్తులను పట్టించుకోవడం లేదు. టీడీపీ పాలనలో కమ్యూనిటీ పారామెడిక్స్‌గా ట్రైనింగ్ క్లాసులు ఏర్పాటు చేశారు. దీనికోసం జీఓఆర్టీ నంబర్ 465ను 2017 ఆగష్టు 22న విడుదల చేశారు కానీ న్యాయం జరగలేదు. రాష్ట్రంలో ఉన్న సుమారు 50వేల మంది ఆర్.ఎం.పి, పీఎంపీలకు గుర్తింపు లేక ఇబ్బందులు పడుతున్నాం. మీరు అధికారంలోకి వచ్చాక మాకు న్యాయం చేయండి.

**గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలకు వినియోగించుకుంటాం**

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వైద్యరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు లేక పేషెంట్లే కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. భారీగా బకాయిలు పెట్టడంతో ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం చేయడంలేదు. కరోనా సమయంలో ఆర్ఎంపీ, పీఎంపీలు గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో సేవచేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక కమ్యూనిటీ పారామెడిక్స్‌ను అధికారికంగా గుర్తించి వారి సేవలను గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలకు వినియోగించుకుంటాం.



# పని భద్రత కల్పించాలి: ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ ప్రతినిధులు

విజయవాడ చుట్టుగుంట సెంటర్‌లో ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ ప్రతినిధులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా 5లక్షల మంది ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్లు ఉన్నారు. ఎలక్ట్రీషియన్లకు సంవత్సరంలో 6నెలలు మాత్రమే పనులు దొరుకుతున్నాయి. ప్రైవేటు ఎలక్ట్రికల్ కార్మికులకు చేయూతనిచ్చి పని భద్రత కల్పించాలి. మాకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. మండలానికొక సర్వీసు సెంటరు పెట్టి స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ ఇవ్వాలి. ప్రైవేటు ఎలక్ట్రికల్ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా పనిముట్లకు రూ.2లక్షల సబ్సిడీ లోన్లు ఇప్పించాలి. 60ఏళ్లు దాటిన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు కల్పించాలి. పేద కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా నెలకు రూ.5వేలు పెన్షన్ సదుపాయం కల్పించాలి. విద్యుత్ ప్రమాదంలో చనిపోయిన వారికి రూ.10లక్షలు నష్టపరిహారం కల్పించాలి. మాకు ఈఎస్‌ఐ వైద్య సదుపాయం ఏర్పాటు చేయాలి. ఎలక్ట్రీషియన్ డేను జనవరి 27న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం నిలిపేసింది. పునరుద్ధరించాలి.

**గతంలో అందించిన పథకాలన్నీ పునరుద్ధరిస్తాం**

జగన్ ఇసుక దోపిడీ పాలసీ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 40లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు రోడ్డునపడ్డారు. నాలుగేళ్ల విధ్వంసక పాలనలో భవన నిర్మాణరంగానికి అనుబంధంగా ఉన్న ఎలక్ట్రికల్ వర్కర్లు తీవ్రంగా నష్టపోయారు. కార్మికుల కోసం ఖర్చుచేయాల్సిన సంక్షేమ బోర్డు నిధులు సుమారు 1200 కోట్లు దారిమళ్లించి తీరని ద్రోహం చేశారు. కరోనా సమయంలో కార్మిక సంక్షేమ బోర్డు నుండి ఒక్క రూపాయి కూడా ఆర్థిక సాయం చేయలేదు. టీడీపీ అధికారంలోకి వచ్చాక భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును బలోపేతం చేస్తాం. సంక్షేమ బోర్డు ద్వారా గతంలో అందించిన పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. కార్మికులకు సంక్షేమబోర్డు ద్వారా గుర్తింపుకార్డులిచ్చి ఈఎస్‌ఐ, చంద్రన్న బీమా వంటి పథకాలు వర్తింపజేస్తాం.







# ఉమ్మడి గుంటూరు జిల్లాలో గర్జించిన యువగళం



## యువగళం దృష్టికి వచ్చిన సమస్యలు - యువనేత హామీలు - నియోజకవర్గాల్లో అవినీతి

1. వినుకొండ అసెంబ్లీ నియోజకవర్గం

వినుకొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రజలు లోకేష్‌ను కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నారు. ప్రధానంగా గ్రామాల్లో తీవ్రమైన తాగునీటి సమస్య, శ్మశానవాటికలు లేకపోవటం, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, రోడ్లు సరిగా లేవని, సాగునీటి సమస్య, మౌలిక సదుపాయాలు, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు, పొలాలకు వెళ్లేందుకు కాలువలపై వంతెనలు, ఉపాధి లేక వలసలు పోవటం గురించి లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు.

### లోకేష్ హామీలు

బొల్లాపల్లి మండల తాగు, సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మిస్తాం.. టీడీపీ గెలిచిన మూడేళ్లలోనే ప్రాజెక్టు పూర్తి చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. పరిశ్రమలు తీసుకొచ్చి పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పూర్తిగా దెబ్బతిన్న రహదారుల స్థానంలో కొత్తవి నిర్మిస్తాం. గుండ్లకమ్మ నదిపై చెక్ డ్యాములు నిర్మించి సాగునీటి వసతి కల్పిస్తాం. రైతులకు పెట్టుబడి తగ్గించి గిట్టుబాటు ధర కల్పిస్తాం. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చి పనులు చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. వినుకొండలో ముస్లిం మైనారిటీల కోసం షాదీఖానా నిర్మిస్తామన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కబ్జాల రాయుడు వినుకొండ ఎమ్మెల్యే బ్రహ్మానాయుడు భూకబ్జాలపై ప్రత్యేక సిట్‌వేస్తాం. భూములు అన్ని వెనక్కి తీసుకోని పేదలకు పంచేస్తామని స్పష్టంచేశారు. బ్రహ్మానాయుడు అవినీతిపై చర్యలు తీసుకుంటామన్నారు. వందల కోట్ల అవినీతి సొమ్ము కక్కిస్తామన్నారు.

## 2. మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గం

స్థానికులు విన్నవించుకున్న సమస్యలు: కారంపూడిలో ఇంటర్, డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలి. పేటసన్నిగండ్లలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయాలి. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. గత ప్రభుత్వం నిర్మించిన షాదీఖానాలో మౌలిక సదుపాయాలను ఈ ప్రభుత్వం ఏర్పాటు చేయడం లేదు. కారంపూడిలో శ్మశానానికి చుట్టూ నిర్మించ తలపెట్టిన ప్రహరీ అసంపూర్తిగా ఉండిపోయింది.దాన్ని పూర్తిచేయడం లేదు.

### లోకేష్ హామీలు

వరికెపూడిశెల ప్రాజెక్టు పూర్తిచేస్తాం. మాచర్లలో ఉన్న 50పడకల ఆసుపత్రి పరిధిని పెంచి అన్ని వైద్య సదుపాయాలతో 100 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌గా మార్పు చేస్తాం. దుర్గి మిర్చి యార్డులో అన్ని వసతులు కల్పించి పూర్తిస్థాయిలో అమ్మకాలు,కొనుగోళ్ల లావాదేవీలు జరిగేలా చర్యలు తీసుకుంటాం. అవసరమైన మేర కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేస్తాం.

మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, అనుచరుల అక్రమ మద్యం, అక్రమ వసూళ్లు, భూకబ్జాలు, జూదం, మట్కా, బినామీ కాంట్రాక్టులతో గత నాలుగేళ్లలో రూ.1000 కోట్లు కొల్లగొట్టారని లోకేష్ ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తరువాత వీటన్నింటి మీదా చర్యలు తీసుకుంటామని లోకేష్ స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే పిన్నెల్లి హత్యా రాజకీయాలు పెచ్చుమీరాయని లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ నాయకులు చంద్రయ్య, జల్లయ్యలను కిరాతకంగా నడిరోడ్డు మీద నరికి చంపేసారు. పంగా వెంకటేశ్వర్లు, గన్నెబోయిన గంగరాజుని, కోటయ్యను హత్య చేశారు.

## 3. గురజాల నియోజకవర్గం

ప్రజలు విన్నవించుకున్న సమస్యలు: జూలకల్లు గ్రామంలో సాగర్ కుడికాలువపై సన్నిగండ్ల వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి దక్షిణ గడ్డ పొలాలకు సాగునీరివ్వాలి. జానపాడు శివారులోని మంచినీటి చెరువుకు ఈ ప్రభుత్వం నీటి సరఫరా నిలిపివేసింది. చెరువులో వేసవికాలంలో అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు 3 కి.మీ దూరంలో ఇళ్ల స్థలాలు కేటాయించారు. వక్ఫ్ బోర్డుల ఆస్తులకు రక్షణ కల్పించాలి. మదరసాలో అఫీస్, అలీమ్ కోర్సులు అయిన వారికి ఉర్దూ టీచర్లుగా ప్రభుత్వ ఉద్యోగాలివ్వాలి. గురజాల నియోజకవర్గంలో జరిగిన దాడులపై న్యాయ విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలి.

### గురజాల నియోజకవర్గానికి హామీలు

టీడీపీ గెలిచిన వెంటనే వాటర్ గ్రిడ్ పథకంద్వారా ప్రతిఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. తంగెడ, కొత్తపాలెం, పిల్లుట్ల గ్రామాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి సాగునీరు అందిస్తాం.కృష్ణానది నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గురజాల, దాచేపల్లి, మాచవరంమండలాల్లోని గ్రామాలకు సాగునీరు అందిస్తాం. పిడుగురాళ్లలో వైశ్య సోదరులకు చెందిన ఆస్తులను వైసీపీ నాయకులు కబ్జా చేసారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మీ ఆస్తులు మీకు తిరిగి ఇప్పిస్తాం.పిడుగురాళ్ల చిప్స్ మిల్లులు, పల్వరైజింగ్ మిల్లుల యజమానులను వైసిపి ప్రభుత్వం వేధిస్తుంది. నోటీసులు, కేసులు అంటూ వేధిస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కేసులన్నీ ఎత్తేస్తాం. పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. పిడుగురాళ్ల బైపాస్ రోడ్డు టిడిపి హయాంలోనే 80శాతం పూర్తయ్యింది. అధికారంలోకి వచ్చిన వెంటనే బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తిచేస్తాం. టిడ్కో ఇళ్లు పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తాం.

### గురజాలలో ఎమ్మెల్యే అక్రమాలు

అక్రమ మైనింగ్‌లో వెయ్యి కోట్లు కొట్టేసాడు క్యాష్ మహేష్. అక్రమ మైనింగ్‌లో రోజుకి రూ.20లక్షలు కొట్టేస్తున్నాడు. ట్రాక్టర్ సున్నపురాయికి రూ.1200కే ట్యాక్స్. తెలంగాణ మద్యం తెచ్చి గురజాలలో అమ్మేస్తున్నారు క్యాష్ మహేష్ అండ్ గ్యాంగ్. నాలుగేళ్లలో రూ.1440 కోట్లు దోచుకున్నాడు. అక్రమ గ్రావెల్ తవ్వకాల ద్వారా రూ.200 కోట్లు. అక్రమ ఇసుక రవాణా ద్వారా రూ.200 కోట్లు. పేకాట క్లబ్బులు, గంజాయి దందా నడుపుతున్నాడు క్యాష్ మహేష్. రూ.400కోట్లు విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేసాడు క్యాష్ మహేష్. నరసరావుపేటలో రూ.200 కోట్లతో భారీ షాపింగ్ కాంప్లెక్స్, కళ్యాణ మండపం, హైదరాబాద్ గచ్చిబౌలిలో రూ.500కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ కడుతున్నాడు. నరసరావుపేట ములకలూరులో 100 ఎకరాలు కొట్టేసాడు. కోడి మేత, సున్నం తయారీ కంపెనీలను బెదిరించి కప్పం కట్టించుకుంటున్నాడు. క్యాష్ మహేష్ మైనింగ్ దందాకి 8 మంది పిల్లలు బలైపోయారు.

## 4. సత్తెనపల్లి నియోజకవర్గం

సమస్యలు: కొండమోడును ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటుచేయాలి. 30 ఏళ్లుగా అటవీ భూమిలో నివాసం ఉంటున్న వీరమ్మకాలనీ, టి.యస్.నగర్ ప్రజలకు ఇంటి పట్టాలు ఇప్పించాలి. అనుమోలు గ్రామం... గత ప్రభుత్వం గోదావరి ద్వారా పెన్నాఇంటర్ లింక్ ద్వారా హరిచంద్రపురం నుండి నకరికల్లు సాగర్ కాలువలోకి నీరు తీసుకుని వచ్చేలా ఫస్ట్‌పేజ్‌లో రూ.6 వేల కోట్లతో మొదలు పెట్టారు. అక్కడకు చేర్చిన మోటార్లు, పైపులు చెదలు పట్టి పోతున్నాయి. కృష్ణా ఎగువ భాగాన వరదలు లేని కారణంగా ఇంతవరకూ సాగర్‌కు నీరు రాలేదు. అనుమోలు నుండి 50 కి.మీ దూరం ఉన్న పేరేచర్లకు వెళ్లే రోడ్లు బాగోలేక ప్రతిరోజూ 2 ప్రమాదాలు జరుగుతున్నాయి.

### సత్తెనపల్లికి ఇచ్చిన హామీలు

వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. పేదలకు టిడ్కో ఇళ్లు పూర్తిచేసి లబ్ధిదారులకు అందిస్తాం. మేజర్‌స్టేడియం, షాదీఖానా భవనాల్ని పూర్తిచేస్తాం. చెక్ డ్యాంల పనులను పూర్తి చేసి నీరందిస్తాం. పేరేచర్ల నుంచి కొండమోడు వరకు ప్రధాన రహదారి విస్తరిస్తాం. సత్తెనపల్లి అచ్చంపేట రోడ్డులోని రైల్వే ఓవర్ బ్రిడ్జిని కేంద్రంతో సంప్రదించి అమలు అయ్యేలా చేస్తాం. రాజుపాలెం నకరికల్లు మండలాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తాం. పులిచింతల పునరావాస కాలనీలని నగర పంచాయతీలతో సమానంగా అభివృద్ధి చేస్తాం.

### సత్తెనపల్లిలో అవినీతి - అక్రమాలు

మంత్రి రాంబాబు అక్రమ మైనింగ్ పై వైకాపా నాయకులు కోర్టుకెక్కారు. మొన్నటి వరకు తమ్ముడు, ఇప్పుడు అల్లుడు, మండలానికి ఒక బ్రోకర్ని పెట్టుకొని దోచేస్తున్నాడు. రుషికొండలా నకరికల్లు, రాజుపాలెం కొండలకి గుండు కొట్టి కోట్లు కొల్లగొడుతున్నాడు. చికెన్ వేస్ట్ తరలించే వాళ్ల దగ్గరా.. పుచ్చకాయల అమ్మే బండ్ల దగ్గరా వసూళు చేస్తున్నాడంటే ఎంతకి దిగజారిపోయాడో అర్థం అవుతోంది. పారిశుద్ధ కార్మికుల ఉద్యోగాలు వేయించడంలోనూ, వారి వేతనాల్లోనూ కాంబాబు వాటాలు అడుగుతున్నాడు. 2019 ఎన్నికలకు ముందు సత్తెనపల్లిలో సెంటు స్థలం లేని అంబటి ఇప్పుడు అవినీతి సొమ్ముతో నియోజకవర్గమంతా పొలాలు, స్థలాలు కొనేశాడు. కొట్టేశాడు. రైతుల్ని బెదిరించి ఎకరా 10 లక్షలకి కొని సెంటు స్థలాల కోసం ప్రభుత్వానికి ఎకరా 40 లక్షలకి అమ్మేసాడు. వైకాపా పాలనలో గంజాయి అడ్డాగా సత్తెనపల్లి నియోజకవర్గం మారిపోయింది. ఏ2 విజయసాయి రెడ్డి బంధువులు సేఫ్ ఫార్మా కంపెనీలో ఉగ్రవాదులకి అవసరమైన డ్రగ్స్ తయారు చేస్తున్నారు.

## 5. పెదకూరపాడు నియోజకవర్గం

సమస్యలు: తాగునీటి సమస్య, పులిచింతల ముంపు బాధితులకు న్యాయం పరిహారం, ఎత్తిపోతల పథకాలు, వాగులపై వంతెనలు, చివరి భూములకు సాగునీరు అందకపోవటం, రోడ్ల నిర్మాణం, అటవీ భూములకు పట్టాల గురించి పలువురు విన్నవించుకున్నారు.

### లోకేష్ హామీలు

నియోజకవర్గంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం. వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో మెరుగైన డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తాం. ఎన్ఎస్పీ కెనాల్ ద్వారా ఎత్తిపోతల పథకం నిర్మించి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం. మిర్చి రైతులకు పెట్టుబడి తగ్గించి, గిట్టుబాటు కల్పించే బాధ్యత నాది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమరేశ్వర దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం. టీడీపీ హయాంలో రూ.24 కోట్లతో నేషనల్ డీఎన్ఏ ల్యాబ్, రీజనల్ కోడింగ్ సెంటర్, పెస్టిసైడ్ ల్యాబ్, ఫర్టిలైజర్ ల్యాబ్ వంటి ల్యాబ్‌లకు అవసరమైన భవనాలను కడితే ఈ ప్రభుత్వం వాటిని ప్రారంభించకుండా వదిలేసింది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రారంభిస్తాం. పెన్నాగోదావరి అనుసంధానం, రూ.2200 కోట్లతో వైకుంఠపురం బ్యారేజ్‌ని ఈ ప్రభుత్వం కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టేసింది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. వాగులపై వంతెనలు, అన్ని ప్రాంతాలకు రోడ్లు నిర్మిస్తాం. అమరావతి నుండి బెల్లంకొండ మధ్య డబుల్ రోడ్లు, మాదిపాడు నుండి ముక్త్యాల వరకూ ఫ్లైఓవర్, మద్దూరు గ్రామంలో ఉన్న కాలువకి ఫ్లైఓవర్ టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తిచేస్తాం.

### పెదకూరపాడులో అవినీతి - అక్రమాలు

ఉమ్మడి గుంటూరు జిల్లా ఇసుక రీచులు అన్నీ ఎమ్మెల్యే శంకర్రావు కబ్జా చేసాడు. ఈయన ఇసుక దాహానికి కృష్ణా నది ఇసుక గుంతల్లో పడి 22 మంది చనిపోయారు. ఇందులో విద్యార్థులు, చిన్నారులు కూడా ఉన్నారు. ప్రతి నెలా రూ.20 కోట్లు జగన్ కి ఇసుక వాటా పంపుతున్నాడు. వైకుంఠపురం లోని పవిత్రమైన కొండకు గుండు కొట్టాడు. నియోజకవర్గం లో ఏ రోడ్డు వెయ్యాలన్నా ఎమ్మెల్యే పార్ట్నర్ గా ఉన్న కంపెనీ వెయ్యాలి. రెండు కోట్ల ఆరు లక్షలతో వేసిన పెదకూరపాడు అత్తలూరు రోడ్డు ఆరు నెలలకే ధ్వంసం అయింది. శ్యాండ్ శంకర్, అయన కుమారుడు చక్రవర్తి చెప్పిందే అధికారులు చెయ్యాలి లేకపోతే సస్పెండ్ చేయిస్తారు. క్రోసూరు మండలంలోని పెరికపాడు గ్రామంలో అటవీ భూమిని శ్యాండ్ శంకర్ ప్రోత్సాహంతో అనుచరులు సుమారు 400 ఎకరాలు ఆక్రమించి వాటిని చదును చేసి అమ్ముకోవడం ప్లాట్లుగా చేసి విక్రయించడం చేస్తున్నారు.

## 6.తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గం

సమస్యలు: రాజధాని రైతులపై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులు పెడుతున్నారు. భూములిచ్చిన రైతులకు కౌలు ఇవ్వకుండా అవస్థలకు గురిచేస్తున్నారు. తాగునీటి సమస్య ఎక్కువగా ఉంది. రోడ్లు సరిగా లేవు. చివరి భూములకు నీరు అందటం లేదు.

### తాడికొండకు ఇచ్చిన హామీలు

రాజధాని రైతులపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తేస్తాం. వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేసి ఇంటింటికీ అంతరాయం లేకుండా స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం. సాగర్ కాల్వల ఆధునీకరణ చేపట్టి కాల్వ చివరి భూములకు నీరందేలా చేస్తాం. రాజధానిలో భాగమైన తాడికొండ నియోజకవర్గంలో టీడీపీ అధికారంలోకి రాగానే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాన్ని పూర్తిచేస్తాం. సకల సౌకర్యాలతో రాజధాని గ్రామాలను అభివృద్ధి చేస్తాం. పాడైపోయిన రోడ్ల నిర్మాణాన్ని చేపట్టి రవాణా కష్టాలను తొలగిస్తాం.

## మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం

సమస్యలు: పసుపు రైతులను ఆదుకోవాలి. సేలం రకం విత్తనాన్ని అందుబాటులోకి తేవాలి. మంగళగిరిలో రంజాన్, బక్రీద్ పండుగల రోజున ప్రార్థనలు చేసుకోవడానికి స్థలాలు సరిపోవడం లేదు. శ్మశాన వాటికకు కూడా స్థలం సరిపోక ఇబ్బందులు పడుతున్నాం. ముస్లింలు వ్యాపారాలు చేసుకోవడానికి షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించాలి. కృష్ణబలిజలకు రిజర్వేషన్లలో న్యాయం చేయాలి. టూవీలర్ మెకానిక్‌ల సమస్యలు పరిష్కరించాలి. తాడేపల్లిలో రిజర్వ్ జోన్‌లో ఉన్న 175ఎకరాలనకు రిజర్వ్‌జోన్ నుండి తొలగించాలి. తాడేపల్లి రైవస్ కాలువపై ఉన్న బ్రిడ్జి కూలిపోయే స్థితిలో ఉంది.

### మంగళగిరిలో ఇచ్చిన హామీలు

తాడేపల్లిలో రిజర్వ్ జోన్‌లో ఉన్న 175 ఎకరాలను ఫ్రీజోన్‌లోకి మారుస్తాం. మంగళగిరిలో ముస్లింలు కోరిన విధంగా 5 ఎకరాలు కేటాయిస్తాం. టీడీపీ అధికారంలోకి వచ్చాక పసుపుపంటకు హార్టికల్చర్ సబ్సిడీలను అందిస్తాం. రైతులు కోరుకుంటున్న విధంగా సేలం రకం విత్తనాలను అందుబాటులోకి తెస్తాం. తాడేపల్లి రైవస్ కాలువ బ్రిడ్జి కొత్తది నిర్మించడానికి చర్యలు చేపడతాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సంచార జాతులుగా ఉన్న కృష్ణ బలిజ కులస్తుల ఆర్థిక స్వావలంబనకు చేయూతనిస్తాం. సబ్సిడీ రుణాలను అందజేసి చిరువ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పిస్తాం. అధికారంలోకి వచ్చాక ఇల్లులేని వారికి పక్కాగృహాలు నిర్మించి ఇస్తాం. టీడీపీ అధికారంలోకి వచ్చాక అధునాతన వాహనాలపై మెకానిక్ లకు శిక్షణ ఇచ్చి, ఉచితంగా టూల్ కిట్స్ అందజేస్తాం. ప్రతి మెకానిక్‌కు గుర్తింపు కార్డు అందజేసి, ప్రమాద బీమా, వైద్యబీమా సౌకర్యం కల్పిస్తాం. రవాణా వాహన యజమానుల సమస్యలు పరిష్కరిస్తాం.

# మేధావులు నోరు తెరవాలి!

ప్రజాస్వామ్యం పరిడవిల్లాలని కోరుకొనే మేధావులు,రాజకీయాల్లో విలువలు అడుగంటాయని వగచే ప్రజా సంఘాలు,ఆంధ్రప్రదేశ్ ని అధోగతి పాలు చేశారని బాధపడే ప్రజలు నోరు తెరవాలి . రాష్ట్రంలో ఏం జరుగు తుందో ప్రజలకు నిర్భయంగా చెప్పగలిగే మేధావులు గళం విప్పాలి. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ప్రజలు ఆనందంగా మనుగడ సాగించాలన్నా,లేక ప్రజలు బానిసత్వంతో కూరుకు పోవాలన్నా, రాష్ట్రంలో అభివృద్ధి కుంటుబడాలి అన్నా మేధావుల ఆలోచనలు కూడా దోహద పడతాయి .కావునా ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న దారుణ పరిణామాలను ప్రజలకు వాస్తవాలు వెల్లడించెందుకు మేధావులు ముందుకు రావాలి .మేధావులు అనేవారు నిబద్ధతో నిరంతరం రాష్ట్రం, సమాజం గురించి ఆలోచిస్తూ, విశ్లేషిస్తూ ప్రజలెన్నుకున్న పాలకుల తప్పొప్పులను ఎత్తి చూపుతూ నలుగురి చేత కొనియాడ బడతారో వారే మేధావిగా గుర్తింప బడతారు. ప్రతి వ్యక్తి మీద ఏదో ఒక సిద్ధాంత ప్రభావం వుంటుంది.కొందరు మేధావులు తాము కట్టు బడిన సిద్ధాంతానికి కట్టుబడి వాటి కనుగుణంగానే ఆలోచనలు చేస్తారు.వారి ఆలోచనలకు విరుద్ధంగా పాలకుల పనితీరు వుంటే విమర్శిస్తూ, ప్రజాభిప్రాయాన్ని తమ గొంతుకగా చేసుకొని రాష్ట్రాభివృద్ధికి, సమాజంలో మార్పునకు కృషి చేస్తారు.కానీ కొంత మంది మేధావులు వ్యక్త పరిచే అభిప్రాయాలు చూస్తుంటే గోపి లను తలపిస్తుంది.ఇటువంటి కుహనా మేధావుల వల్ల రాష్ట్రానికి, సమాజానికి చేటు తప్ప ఎటువంటి ప్రయోజనం వుండదు.సమస్య తీవ్రతను బట్టి కూలంకషంగా విశ్లేషించడం మానేశారు కొందరు మేధావులు.నిజంగా మేధావులు అనే వారు తమ,తమ రంగాలకే పరిమితం అయి తాము చెప్పదలుచు కొన్నది నిర్భయంగా చెప్పడానికి ఏమాత్రం సంకోచించరు.కానీ ఇందుకు విరుద్ధంగా కొందరు ఏ రంగానికి చెందిన వారు అయినా రాజకీయ రంగం లోకి దొరబడి వారికి నచ్చిన వారికి అబద్దాల భజన చేస్తున్నారు ఇటువంటి కిరాయి మేధావుల రాష్ట్రం, ప్రజలు నష్టపోవాల్సి వస్తుంది.

కులాలు, మతాలు, వర్గాల పేరుతో ప్రజలను విడదీసి పాలిస్తు న్నారు పాలకులు. ఈ పరిస్థితులను అర్థం చేసుకొని మేధావులు తిప్పికొట్టకపోతే పెను ప్రమాదం ఎదుర్కో వాల్సి వుంటుంది.తమ భవిష్యత్‌ను తీర్చి దిద్దు కోవాల్సిన ప్రజలు కూడా రాష్ట్ర ప్రయోజనాలు గురించి ఆలోచించక పోవడం విచారకరం. ప్రభుత్వం ఏం చేసినా,చెయ్యకపోయినా ప్రజలు కూడా ప్రశ్నించడం మానేసారు. తాయిలాలతో సరిపెట్టుకొంటున్నారు. కానీ ప్రశ్నించకపోతే ప్రగతి లేదు,ప్రశ్నలేక పోతే అభివృద్ధి లేదు. ప్రశ్న లేక పోతే భవిత లేదు. కావునా ప్రజలు మేల్కోవాలి.రాష్ట్ర భవిష్యత్ ప్రజల చేతుల్లోనే వుంది.అసమర్థుల,అక్ర మార్కుల ,అవినీతి పరుల పాలబడిన భావి నవ్యాంధ్రా నిర్మాణం గాడిలో పడాలి అంటే ప్రశ్నించడమే కీలకం. రాష్ట్రానికి,ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్నిప్రజల ముందుంచడానికి మేధావులు ముందుకు రాకపోతే రాష్ట్రానికి,ప్రజలకు మరింత చేటుచేసిన వారు అవుతారు.

ఒక మూర్ఖుడు పరిపాలనలో రాష్ట్రానికి జరిగే నష్టమేంటో ప్రజలకు చెప్పడానికి రాష్ట్రంలో వున్నమేధావులు ముందుకు రావడం లేదు. రాకపోగా రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్న వారికే మద్దతుగా మాట్లాడుతున్నారు.కొందరు మేధావులకు రాష్ట్ర,ప్రజల ప్రయోజనాల కంటే, స్వార్థ ప్రయోజనాలే వారికి ముఖ్యంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రం పరిస్థితి తెగిన గాలి పటం చందం అయింది. ఒక అసమర్థుడు అధికారంలోకి రావడానికి కొందరు మేధావులు దోహద పడ్డారు. నేడు రాష్ట్రం సర్వనాశనం కావడానికి వారు కారకులే. ఉదాహరణకి రాష్ట్ర అర్థికాభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించే రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు జగన్‌రెడ్డి ఏ గతి పట్టించారో మేధావులకు కనపడటం లేదా? రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ అభివృద్ధి చెందుతున్నదంటే హైదరాబాద్ మహానగరమే కారణం. హైదరాబాద్ నుంచి వచ్చే ఆదాయం లేకపోతే తెలంగాణలోని మిగతా ప్రాంతాల పరిస్థితి అధోగతే.అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయగలుగుతున్నారంటే అందుకు హైదరాబాద్ నుంచి వచ్చే ఆదాయమే అని అందరికి తెలిసిందే. ఆంధ్ర ప్రదేశ్ విషయానికి వస్తే రాష్ట్రం ఏర్పడి పదేళ్లు అవుతున్నా రాజధాని కూడా లేని పరిస్థితి ఏర్పడిందంటే అందుకు జగన్ రెడ్డి కారణం కాదా? ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పైసా ఖర్చు లేకుండా రైతులు వేలాది ఎకరాల భూమిని స్వచ్ఛందగా రాజధాని కోసం ఇచ్చారు. రాజధాని నిర్మించే మహత్తర అవకాశాన్ని కాలదన్నిజగన్ దుష్ట తలంపులతో అమరావతిని పాడు బెట్టారు. నాలుగేళ్లలో ఒక్క ఇటుక కూడా వేయలేదు.దీని పై రాష్ట్రంలో వున్న మేధావులు ఎన్నడన్నా ప్రశ్నించారా? ప్రశ్నించాల్సిన బాధ్యత మేధావులకు లేదా? అట్లాగే పోలవరం ఆంధ్రప్రదేశ్ కు జీవనాడి.రాష్ట్ర, ప్రజల భవిష్యత్ ఈ ప్రాజెక్టు నిర్మాణం పై ఆధార పడివుంది.అందుకే దీని నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఒక బృహత్తర యజ్ఞంగా పెట్టుకొని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి సోమవారాన్ని పోలవారంగా మార్చి ప్రాజెక్టు నిర్మాణ పనులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ 76 సార్లు వర్చువల్ సమీక్షలు,26 సార్లు ఫీల్డ్ విజిట్స్ తో ఎక్కడా ఎటువంటి ఆటంకాలు రాకుండా పోలవరం సాకారం దిశగా నిర్మాణ పనులు పరుగులు పెట్టించారు చంద్రబాబు.దేశంలోనే అతిపెద్ద భారీ ప్రాజెక్టు నిర్మాణం యుద్ధ ప్రాతి పదికన సాకారం దిశ గా సాగటం చంద్రబాబు పట్టుదలకు,నిబద్ధతకు అద్దం పట్టింది . రైతుల బంగారు భవితకు బాటలు వేసే బహుళార్థక సాధక ప్రాజెక్టును ఎంత తొందరగా పూర్తి చెయ్యగలిగితే రాష్ట్రానికి అంత మేలు జరుగుతుందని భావించి పోలవరాన్ని72 శాతం పూర్తి చేసింది గత ప్రభుత్వం. దీంతో పోలవరం పూర్తి అవుతుందన్న ఆశావాహ దృక్పదం రాష్ట్రం అంతా పరవళ్ళు తొక్కింది. కానీ 2019 ఎన్నికల్లో తెలుగుదేశం ఓడిపోయి అధికారం అసమర్థుడకు దక్కి పోలవరం మళ్ళీ బలి పీటమేక్కింది.

ఓ అసమర్థుడు అధికారంలోకి వస్తే జరిగే నష్టమేంటో చెప్పడానికి పోలవరం ప్రాజెక్టు కేస్ స్టడీవంటిది. పోలవరాన్ని నాశనం చేసి ప్రాజెక్టు నిర్మాణంపై చేతు లెత్తేసిన వ్యక్తిని మన గ్రేట్ మేధావులు కొందరు ప్రశ్నించడం లేదు.ఆనాడు అసమర్థుడు అధికారంలోకి రావడానికి మద్దతుగా నిలిచిన మేధావులు ఎందుకు నేడు మాట్లాదరు? పేదలను ముందుపెట్టి రాజకీయాలు చేయడానికి అలవాటు పడ్డారు. లేచింది మొదలు పేదల జపం చేసే జగన్మోహన్ రెడ్డి ఆచరణలో చేస్తున్నది ఏమిటి? సంక్షేమ పథకాల పేరిట ఈ నాలుగున్నరేళ్లలో మహా అయితే ఒక్కో కుటుంబానికి లక్షన్నర రూపాయలు పంచి పెట్టి ఉంటారు. అందుకోసం రూ 8 లక్షల కోట్ల అప్పులు చేశారు. ఈ సోకాల్డ్ సంక్షేమ పథకాలకు ప్రచారం పేరిట తన సొంత మీడియా సంస్థలకు ఈ నాలుగున్నరేళ్లలో దాదాపు రూ 500 కోట్ల రూపాయలను దోచి పెట్టారు. రాష్ట్రాన్ని అప్పుల పాల్జేసి కూడా పేదలకు ఇచ్చింది లక్షన్నర రూపాయల వంతున మాత్రమే ఇచ్చిన జగన్ రెడ్డి,తన సొంత మీడియా వ్యవస్థలకు మళ్లించింది మాత్రం రూ 500 కోట్ల రూపాయలు. ఇంతకంటే మోసం దగా ఉంటుందా? ఇటువంటి దారుణాల పై మేధావులు మాట్లాడారా? జగన్‌రెడ్డి కపటత్వాన్ని మేధావులు, ప్రజలు ప్రశ్నించరా?ఒక్క చాన్స్ అని అడిగితే, నమ్మి అధికారం అప్పగించినందుకు రాష్ట్రం కోల్పోయింది ఏమిటో మేధావులు గుర్తించరా? రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతున్నప్పటికీ నోరు తెరవాల్సిన వాళు మౌనంగా ఉండటం ఏమిటి?

ప్రజాస్వామ్య వ్యవస్థలో విమర్శనాత్మక దృష్టిలో విశ్లేషించి ప్రజలకు వాస్తవాలు వెల్లడించే మేధావులు అవసరం.నిజాన్ని నిర్భయంగా ప్రపంచానికి చాటడానికి ఏ మాత్రం మేధావులు రాజీపడరాదు.కానీ మేధావులనబడేవారు,అనుభవ శీలు రైనా వారు కూడా కేవలం స్వార్థ బుద్ధితో అబద్దాలను నిజాలుగా,చెడును మంచిగా నమ్మించే ప్రయత్నం చెయ్యడం భాధ్యతారాహిత్యం.కొందరు మేధావులు తాము చెప్పదలుచుకొన్నది చెప్పి ప్రజలను నమ్మించడానికి ప్రయత్నిస్తున్నారు.మేధావులు అనేవారిలో నైతిక విలువలు,ఆలోచనలు అడుగంటి పోవడమే దీనికి కారణం.ఇటువంటి కుహనా మేధావుల సంఖ్య పెరిగిపోతుంది.వీరు ప్రవచించే నీతులు కింద నిజం కప్పబడిపోయింది.తమ స్వార్థ ప్రయోజనాలకోసం జరగనిది,జరిగినట్లు, చెడును మంచిగా చెప్పడం వల్ల సమాజానికి ఎంత చేటుచేస్తున్నారో వారే అర్థం చేసుకోవాలి. నిజాన్ని నిర్భయంగా ప్రజలకు చెప్పడానికి మేధావులు ముందుకు రాకపోతే ప్రజలకు నష్టం చేసినవారు అవుతారు.దీని వల్ల ఉగ్రవాదులు వల్ల వచ్చే ప్రమాదం కన్నా,అబద్దాలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్న మేధావుల వల్లనే ప్రమాదం పొంచి వున్నదని చెప్పక తప్పదు.

ఇప్పటికైనా ప్రజలకు వాస్తవాలు వివరించేందుకు మేధావులు ముందుకు రావాలి.రాష్ట్రంలో చోటు చేసుకొంటున్న పరిణామాలు, సంఘటనలు పై ప్రజాస్వామ్య వాదులు,మేధావులు గళం విప్పాలి. సంఖ్యా బలంతో ప్రభుత్వం పార్లమెంటరీ సాంప్రదాయాలను, పద్ధతులను,చట్టాలను కాలరాసి ఇష్టాను సారంపాలన సాగిస్తున్నారు. కావునా జనచైతన్యమే ప్రజాస్వామ్యానికి రక్ష.ప్రభుత్వం సక్రమమైన పాలన అందించనప్పుడు ప్రశ్నించాల్సిన భాధ్యత ప్రజలు,మేధావులదే.ప్రజలు ఓటు వేసి తమ భాధ్యత తీరినట్లు గా భావించడం వల్లనే అరాచకం, అహంకారం,స్వార్థం,అవినీతి,నియంతృత్వం పెరిగి పోయింది.నిరంతరం ప్రభుత్వ పనితీరును ప్రశ్నించే పరిపక్వత,చైతన్యం ప్రజల్లో వుండాలి. కావునా ఇప్పటికైనా మేధావులు,ప్రజలు నోరు తెరవాలి.

## లోకేష్ యాత్రను అడ్డుకునే కుట్ర జరుగుతోంది

- దేవినేని అవినాష్ మరోసారి బలిపశువు కాబోతున్నాడు
- యువగళం పాదయాత్రను అడ్డుకుంటే దీటుగా జవాబు ఇస్తాం
- టీడీపీ నేత బుద్దా వెంకన్న హెచ్చరిక



విజయవాడ (చైతన్యరథం) : సీఎం జగన్‌పై టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కుట్రలో భాగంగానే మొన్న ముఖ్యమంత్రి జగన్.. దేవినేని అవినాష్ ఇంటికి వెళ్లారని ఆరోపించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో లోకేష్ పాదయాత్ర, గన్నవరంలో బహిరంగ సభను ఆటంకపరచాలని కుట్ర జరుగుతుందని, అందులో భాగంగానే ఇరువురి భేటీ జరిగిందని పేర్కొన్నారు. ఎప్పుడో ప్రారంభించిన హయత్ హెూటల్‌ను సీఎం మరోసారి ప్రారంభించటమేంటని బుద్దా ప్రశ్నించారు. ఎవరైనా లోకేష్ పాదయాత్రను అడ్డుకోవాలని చూసినా, ఇబ్బందులు కలిగించాలని ప్రయత్నించినా దీటుగా జవాబు ఇస్తామని హెచ్చరించారు. దేవినేని అవినాష్ బలి పశువు కావడం, విజయవాడ సిటీలో వైసీపీ మట్టి కొట్టుకుపోవడం ఖాయమని అన్నారు. యార్లగడ్డను జగన్ వాడుకొని వదిలేసాడన్న బుద్దా వెంకన్న.. నోరేసుకుపడే వైసీపీ నేతలు కూడా బలి పశువులు కాబోతున్నారని అన్నారు.

యార్లగర్లడ్డ వెంకట్రావు రాకను స్వాగతిస్తున్నా మన్న బద్దా వెంకన్న... ఆయన అపాయింట్‌మెంట్ విషయం అధిష్ఠానం చూసుకుంటుందని స్పష్టం చేశారు. యార్లగర్లడ్డ రాకతో తెలుగుదేశం పార్టీ బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విజయ వాడలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాద యాత్ర సంద ర్భంగా ప్రకాశం బ్యారేజీ స్వాగత ఫ్లెక్సీ ఫ్లెలతో నిండిపోయింది. పాదయాత్ర సాగే మార్గం మొత్తం భారీ ఫ్లెక్సీఫ్లెలు, స్వాగత ద్వారాలను పార్టీ సీనియర్ నేత కేశినేని చిన్ని(శివనాథ్) ఏర్పాటు చేశారు. స్వాగత ఏర్పాట్లను కేశినేని చిన్ని, బుద్దా వెంకన్న ఇతర నేతలు పరిశీలించారు. యార్లగడ్డను పార్టీలో చేర్చుకునే అంశం పార్టీ అధినాయకత్వమే చూసుకుంటుందని స్పష్టం చేశారు. యార్లగర్లడ్డ విషయంలో చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తమకు సమ్మతమేనని స్పష్టం చేశారు.

యార్లగడ్డను వైసీపీ వాడుకుని వదిలేసిందని విమర్శించారు. బెజవాడలోని వైసీపీ మూడు సీట్లనుట్ల ప్రకటించడానికి సజ్జల ఎవరని ప్రశ్నించారు. మూడు సీట్లల్లోనూ వైసీపీ మట్టి కరవడం ఖాయమని నేతలు స్పష్టం చేశారు.

## మన్నవ మోహనకృష్ణ ఆధ్వర్యంలో 150 కార్లతో భారీ ర్యాలీ

- యువగళం పాదయాత్రకు ఘనమైన వీడ్కోలు



గుంటూరు (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహన కృష్ణ భారీ కార్ ర్యాలీ నిర్వహించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 350 కిలోమీటర్లకు పైగా యువగళం పాదయాత్ర విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా యువనేత నారా లోకేష్‌కి శుభాకాంక్షలు తెలియచేస్తూ గుంటూరు నగరం నుండి మంగళగిరి వరకు 150 కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ జెండా ఊపి కార్ ర్యాలీని ప్రారంభించారు. లోకేష్ చేపట్టిన యువగళం మహాప్రభంజనంగా మారిందని, లోకేష్ పాదయాత్ర ఏ ప్రాంతంలో అడుగుపెట్టిన జన సునామీని తలపిస్తుందని మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. పాదయాత్రపై అవాకులు చవాకులు పేలిన వారు నేడు లోకేష్ సంకల్పాన్ని చూసి నోరెళ్లబెడుతున్నారని అన్నారు.

రానున్న ఎన్నికల్లో టీడీపీదే అధికారమని మోహనకృష్ణ స్పష్టం చేశారు. గుంటూరు జిల్లాలో యువగళం పాదయత్రని విజయవంతం చేసిన ప్రతిఒక్క కార్యకర్తకు, నాయకులకు మోహనకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారీఎత్తున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఉపఎన్నికల కోసం ఇంతగా దిగజారాలా: నిమ్మల

- అక్రమాలు.. అరాచకాలపైనే ఆధారపడిన వైసీపీ
- నిబంధనలు ఉల్లంఘించిన వాలంటీర్లు.. అధికారులపై ఆధారాలతో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం
- పోలింగ్ సరళి చూశాక వైసీపీ బెదిరింపుల్ని ప్రజలు ఖాతరు చేయలేదని స్పష్టమైంది

అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా పలు పంచాయతీలకు జరిగిన ఉప ఎన్నికల్లో అధికారపార్టీ అరాచకత్వం, దాడులు, కేసులు, బైండోవర్లపైనే ఆధారపడిందని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు, శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఉప ఎన్నికల సరళి చూస్తే గాంధీమహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి తూట్లుపొడిచేలా వైసీపీ ప్రభుత్వం వ్యవహరించిందనేది స్పష్టంగా కనిపిస్తోందన్నారు. 98 శాతం హామీలు అమలు చేశామని, సంక్షేమ పథకాలతో ప్రజల మనసులు చూరగొన్నామని చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం సాదాసీదా పంచాయతీ ఉపఎన్నికల్లో అరాచకాన్ని, పోలీసుల్ని, వాలంటీర్లను నమ్ముకోవడం విడ్డూరంగా ఉందన్నారు. పంచాయతీ ఉపఎన్నికల పోలింగ్ సరళి చూస్తే, గెలుపు కోసం వైసీపీ ఎంతగా దిగజారిందో స్పష్టమవుతోంది. వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గొనరా దని, ఎన్నికల క్రతువులో వారు ఎక్కడా ఏవిధంగానూ భాగస్వాములు కారాదని కేంద్ర ఎన్నికలసంఘం స్పష్టంగా చెప్పినా కూడా ఈ ఉపఎన్నికల్లో వాలంటీర్ల పాత్ర, ప్రమేయం ఎన్నికల సంఘం ఆదేశాలను బేఖాతరు చేసినట్టు సుస్పష్టమవుతోంది. పంచాయతీ ఉపఎన్నికల్లో పరిధి దాటి వ్యవహరించిన వాలంటీర్లపై కచ్చితంగా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం. వాలంటీర్లను కట్టడి చేయకుండా అధికార పార్టీ ఆదేశాలకు తలొగ్గిన కలెక్టర్లు కూడా ఎన్నికలసంఘం ముందు నిలబడి సమాధానం చెప్పేలా చేస్తామని రామానాయుడు స్పష్టం చేశారు.



### నియోజకవర్గాల వారీగా వైసీపీ అరాచకాలు... అధికారుల తప్పులు

గోపాలపురం నియోజకవర్గంలోని 12వవార్డ్ ఎన్నిక కోసం ఓటుకి రూ.5 వేలు పంపిణీ చేసే స్థాయికి వైసీపీ వెళ్లింది. (డబ్బుపంచుతున్న ఫోటోలను రామానాయుడు విలేకరులకు చూపించారు) హిందూపురం నియోజకవర్గంలోని చలివెందుల పంచాయతీలో వైసీపీ ఎంపీపీ పోలింగ్ బూత్ వద్దే ఓటర్లకు డబ్బులు పంచాడు. అక్కడే వాలంటీర్లు ఓటర్లకు స్లిప్పులు అందిస్తూ, డబ్బులు ఇవ్వచూపుతూ, ప్రలోభాలకు గురి చేశారు. (ఆయా ఘటనలకు సంబంధించిన చిత్రాలను కూడా రామానాయుడు విలేకరుల ఎదుట ప్రదర్శించారు) కొండెపి నియోజకవర్గంలో పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ తరుపు పనిచేసే క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లను బైండోవర్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం వైసీపీ భయానికి నిదర్శనం. అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలో రామకృష్ణ,నాగేంద్ర అనే వాలంటీర్లు వైసీపీ అభ్యర్థికి ఓటేయకుంటే, పథకాలు నిలిపేస్తామని బహిరంగంగానే ఓటర్లను బెదిరించారు. అరకు పార్లమెంట్ పాడేరు,సాలూరు నియోజకవర్గాల్లోని వార్డు ఎన్నికల కోసం వైసీపీ దారుణంగా బరితెగించింది.

రేవళ్ల పంచాయతీలో 5వ వార్డుకి ఎన్నిక జరుగుతుంటే, 6,7వ వార్డుల ఓటర్లను 5వ వార్డులో చూపించి, 5వ వార్డులోని టీడీపీ ఓటర్లను ఇతరవార్డుల్లో చూపిస్తూ ఓటర్ జాబితా సిద్ధంచేశారు. సాలూరు నియోజకవర్గంలోని పణుకు వలస పంచాయతీలోని 7వ వార్డుకి ఎన్నిక జరుగుతుంటే, ఆ వార్డులోని 72 టీడీపీ ఓట్లను ఇతర వార్డుల్లోకి మార్చారు. 5,6 వార్డుల్లోని వైసీపీ ఓటర్లను 7వ వార్డులో చూపించి, యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడ్డారు. తెనాలి నియోజకవర్గంలోని హాం పేట 7వ వార్డులో వైసీపీ నేతలు మద్యం పంచుతుంటే, దాన్ని అడ్డుకున్న టీడీపీ నేతల్ని పోలీసులు అరెస్ట్ చేశారు. కైకలూరు నియోజకవర్గంలోని ముదినేపల్లి మండలం వనదద్రు పంచాయతీలో స్థానిక ఎమ్మెల్యే కుమారుడు దూలం వినయ్‌పోలింగ్ బూత్‌లోకి వెళ్లి, ఓటర్లను ప్రభావితం చేయడంతోపాటు, రిగ్గింగ్‌కు పాల్పడేలా అధికార పార్టీ వాళ్లను ప్రోత్సహించాడు. ఎమ్మెల్యే కుమారుడు అంత నిర్భయంగా పోలింగ్ బూత్‌లోకి చొరబడినా స్థానిక పోలీసులు అతన్ని అడ్డుకోలేదు. ఈవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా అధికారపార్టీ స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడింది. వీటికి సంబంధించిన అన్ని ఆధారాలను సేకరించామని రామానాయుడు చెప్పారు.

### వైసీపీ అక్రమాలు, వాలంటీర్ల వ్యవహారశైలిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం

పంచాయతీ ఉప ఎన్నికల్లో జరిగిన ఘటనలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం. తప్పు చేస్తున్న వారిని కట్టడి చేయాల్సిన వారు తమకేమీ పట్టనట్టు వ్యవహరించినందుకు భవిష్యత్‌లో కోర్టు బోనులో నిలబడక తప్పదని హెచ్చరిస్తున్నాం. ఎన్నికల తంతులో జోక్యం చేసుకున్న వాలంటీర్లపై చర్యలు తీసుకోని కలెక్టర్లు కూడా ఎన్నకల సంఘానికి జవాబు చెప్పాల్సిందే. స్థానిక సంస్థల ఉపఎన్నికల పోలింగ్ సరళి చూశాక, గతంలో వైసీపీ గెలిచిన పంచాయతీలు, వార్డుల్ని టీడీపీ గెలవబోతోందని స్పష్టమైంది. వాలంటీర్లు, స్థానిక వైసీపీ నేతలపై ప్రజలు తిరగబడి, నిలదీసిన తీరే అందుకు నిదర్శనం. 4, 5 నెలల్లో మునిగిపోయే వైసీపీ ప్రభుత్వానికి గ్రామ ఓటర్లు భయపడలేదని రామానాయుడు స్పష్టం చేశారు.

### అధికార పార్టీ ఎమ్మెల్యేని ఓటర్ల మధ్య తిరగనిచ్చిన అధికారుల్ని వదిలేది లేదు

కొండెపి టీడీపీ శాసనసభ్యుడు బాల వీరాంజనేయస్వామిని ఎన్నిక జరిగే గ్రామంలోకి అడుగు పెట్టనివ్వకుండా గృహనిర్బంధం చేసిన పోలీసులు, మరో పక్క దెందులూరు వైసీపీ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిని స్వయంగా తీసుకెళ్లి పోలింగ్ కేంద్రంలో కూర్చోబెట్టడం ఎన్నికల నిబం ధనలకు విరుద్ధంకాదా అని రామా నాయుడు ప్రశ్నించారు. అధికారపార్టీ ఎమ్మెల్యే అయినంత మాత్రాన అతన్ని ఎన్నికలు జరిగే ప్రాంతంలోకి అనుమతి స్తారా? స్వేచ్ఛగా ఓటర్ల మధ్య తిరగనిస్తారా? అధికారమదంతో ప్రభుత్వం ఎంతగా అరాచకాలకు పాల్పడినా, వాలంటీర్లతో ఓటర్లనుభయపెట్టే ప్రయత్నం చేసినా ప్రజలు లెక్కచేయలేదు. అనేక ప్రాంతాల్లో ప్రజలు నిర్భయంగా వాలంటీర్లను ఎదిరించి, వైసీపీ ప్రభుత్వ దుర్మార్గాలపై తిరగబడ్డారు. పథకాలు ఆపేస్తామని బెదిరించిన వాలంటీర్లను ప్రజలుఎక్కడా లెక్క చేయకుండా కొన్ని నెలల్లో పోయే ప్రభుత్వానికి మేం భయపడమని తెగేసి చెప్పారని రామానాయుడు అన్నారు.

---

## పంచాయతీ ఉపఎన్నికల్లో వైసీపీ అక్రమాలు: ధూళిపాళ్ళ నరేంద్ర

- వీరమ్మకుంటలో టీడీపీ కార్యకర్తలపై వైసీపీ రౌడీల దాడి దుర్మార్గం
- సార్వత్రిక ఎన్నికల తర్వాత ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి దెందులూరు నుండి పారిపోవడం ఖాయం



అమరావతి: ఓటమి భయంతో పంచాయతీల ఉప ఎన్నికల్లోనూ వైసీపీ అక్రమాలకు పాల్పడిందని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర ఆరో పించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా దెందులూరు నియోజకవర్గం వీరమ్మకుంటలో టీడీపీ కార్యకర్తలపై వైసీపీ సైకోల దాడి జగన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శనమని శనివారం ఒక ప్రకటనలో నరేంద్ర విమర్శించారు. ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. నాలుగేళ్లు గడిచినా ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి తీరు మారడం లేదు. ఎమ్మెల్యే అండచూసుకుని రెచ్చిపోయే వైసీపీ కార్యకర్తలకు ఒక్కటే చెబుతున్నాను. సార్వత్రిక ఎన్నికలయ్యాక అబ్బయ్య చౌదరి దెందులూరు వదిలి పారిపోతాడు. అప్పుడు మీ గతి ఏంటో ఆలోచించుకోండి. టీడీపీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను వీరమ్మకుంట గ్రామంలోకి ఎందుకు అనుమతించరు? వైసీపీ నేతలకు ఉన్న స్వేచ్ఛ టీడీపీ వారికి ఉండదా? పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం సరైంది కాదు. పాకాల, హిందూపురం సహా పలు చోట్ల వైసీపీ కార్యకర్తలు దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడం దేనికి సంకేతం? వీరమ్మకుంట సర్పంచ్ ఉప ఎన్నికల్లో చోటుచేసుకున్న అక్రమాలపై తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలి. దాడి చేసిన వైసీపీ రౌడీ మూకపై కేసులు నమోదు చేయాలని నరేంద్ర డిమాండ్ చేశారు.

## వాలంటీర్లపై చర్యలు తీసుకోండి: అశోక్‌బాబు



అమరావతి: నిబంధనలు ఉల్లంఘించి పంచాయతీ ఉప ఎన్నికల్లో అధికార వైసీపీ తరపున ప్రచారం చేసిన వాలంటీర్లపై చర్యలు తీసుకోవాలని టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు డిమాండ్ చేశారు. ఆ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు, జిల్లా కలెక్టర్‌కు శనివారం ఫిర్యాదు చేశారు. హిందూపూర్ నియోజకవర్గం చలివెందుల పంచాయతీ ఎన్నికలలో వైసీపీకి పోలింగ్ బూత్ దగ్గర ప్రచారం చేస్తున్న వాలుంటీర్లు శ్వేత, నరేష్‌లను విధుల నుండి తొలగించాలని తన ఫిర్యాదులో అశోక్ బాబు పేర్కొన్నారు.

# అక్రమంగా ఓట్లు తొలగిస్తున్నారు

**పర్చూరులో 7 వేల ఓట్ల తొలగింపునకు కుట్రలు ◆ సమగ్ర విచారణ జరిపించాలి**

**కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మరో లేఖ**

అమరావతి: బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలో టీడీపీ సానుభూతి పరుల ఓట్లు అక్రమంగా తొలగించేందుకు అధికార వైసీపీ నేతలు కుట్రలు పన్ను తున్నారని టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు ఆరోపించారు. ఆ మేరకు శని వారం కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. తన నియోజకవర్గంలో ఓట్ల తొలగింపుపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఇటీవల సాంబశివరావు ఒక లేఖ రాసిన విషయం తెలిసిందే. ఓట్ల తొలగింపులో వైసీపీ అక్రమాల గుట్టురట్టు చేస్తూ తాజాగా మరో లేఖ రాశారు. పర్చూరు నియోజ కవర్గంలో 7వేల ఓట్లు తొలగించేందుకు ఫామ్ 7 దరఖాస్తులు సమర్పించార న్నారు. సంబంధిత వ్యక్తుల ప్రమేయం లేకుండా ఓట్ల తొలగింపునకు ఆన్‌లైన్‌లో భారీగా దరఖాస్తులు సమర్పించారన్నారు. ఒక్కొక్క బూత్‌లో ఒకే వ్యక్తి పేరుతో అన్‌లైన్‌లో వందల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయన్నారు. అధికార పార్టీ నేతలు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అన్‌లైన్‌లో చేసిన దరఖాస్తులపై సమగ్రంగా విచారణ జరపాలి. ఓట్ల తొలగింపులో క్షేత్రస్థాయిలో అనేక అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. ఇటీవల ఓట్ల తొలగింపులో అధికారుల ప్రమేయంపై ఆధారా లతో ఎమ్మెల్యే ఏలూరి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తాజాగా అధికార పార్టీ దురుద్దేశంతో పాల్పడిన అవకతవకలు సాక్ష్యాలతో నిరూపిస్తూ మరో లేఖ రాశారు.



టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగిం చేందుకు అధికార పార్టీ అద్దుదారులు తొక్కుతోందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అర్హుల ఓట్లు తొలగించేలా అక్రమాలకు పాల్పడుతోందన్నారు. ఓట్ల తొలగింపులో అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని సాంబశివరావు కోరారు. ఎన్నికల విధులకు సంబంధం లేని వాలంటీర్ల ద్వారా క్షేత్రస్థాయిలో వివరాల సేకరిస్తున్నారన్నారు. తన ఓటును తానే తొలగించుకుంటున్నట్లు ఓటర్ల పేరుతో దొంగ దరఖాస్తులు సమర్పిస్తున్నారన్నారు. రాజకీయ లబ్ధి కోసమే అధికార పార్టీ నేతలు కుట్రతో టీడీపీ సానుభూతిపరుల ఓట్ల తొలగింపుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అన్‌లైన్‌లో వ్యక్తుల పేరుతో వందల సంఖ్యలో అక్రమంగా సమర్పించిన దరఖాస్తుల వివరాలను తన లేఖతో జతపరిచారు.

# ఎన్నిక ఏదైనా గెలుపు కోసం అధికార దుర్వినియోగం, అడ్డదారులే

- పంచాయతీ ఉప ఎన్నికల్లో పోలీసులు, వాలంటీర్లు, డబ్బు, మద్యాన్నే నమ్ముకున్న అధికార పార్టీ
- వైసీపీ దుశ్చర్యలు.. పోలీసులు, వాలంటీర్ల ఓవరాక్షన్‌పై ఎన్నికల కమిషన్ స్పందించదా?
- మండిపడ్డ టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు నక్కా ఆనందబాబు

అమరావతి: రాష్ట్రంలో పలుచోట్ల జరుగుతున్న పంచాయతీ ఉపఎన్నికల్లో కూడా అధికారపార్టీ నిస్సిగ్గుగా అధికార దుర్వినియోగానికి పాల్పడిందని, ప్రజాస్వామ్యంలో ఎన్నికలను అవహేళనగా, ఒక ప్రహసనంలా మార్చిన ప్రభుత్వ తీరుతో పాలకులకు కనీస ఇంగిత జ్ఞానం కూడా లేదని స్పష్టమైందని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు, మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబు విమర్శించారు.

మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 34 పంచాయతీలు, 234 వార్డుల్లో ఉపఎన్నికలు జరిగాయి.. ఈ ఎన్నికలతోగానీ, వెలువడే ఫలితాలతో గానీ ఎవరికీ ఏమీ వచ్చేది లేదని తెలిసి కూడా అధికారంలో ఉన్నామన్న అహంకారంతో, వైసీపీ నేతలు దిగజారి ప్రవర్తించారన్నారు. ఈస్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పోలీస్ వ్యవస్థను, వాలంటీర్లను వైసీపీ ఇష్టానుసారం దుర్వినియోగం చేసింది. ఈ చిన్నపాటి ఎన్నికలకే అధికార పార్టీ ఇలా వ్యవహరిస్తే, 7, 8 నెలల్లో జరిగే సాధారణ ఎన్నికల్లో పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు.

దెందులూరు నియోజకవర్గంలో వీరమ్మకుంట పంచాయతీ ఉపఎన్నిక జరుగుతుంటే, స్థానిక వైసీపీ ఎమ్మెల్యే పోలింగ్ బూత్‌లో కూర్చొని మరీ దగ్గరుండి తన పార్టీ వాళ్లతో రిగ్గింగ్ చేయించాడు. స్థానిక డీఎస్పీ తానే ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిని స్వయంగా పోలింగ్ బూత్ లోకి తీసుకెళ్లడాన్ని ఏమనాలి? దెందులూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ చింతమ నేని ప్రభాకర్, మా పార్టీ కార్యకర్తల్ని ఆ దరిదాపుల్లోకి రాకుండా అడ్డుకున్న పోలీసులు, ఎమ్మెల్యేని బూత్‌లోకి అనుమతించడం ప్రజాస్వామ్య విరుద్ధం కాదా అని ఆనందబాబు ప్రశ్నించారు.



### టీడీపీ ఎమ్మెల్యేని గృహనిర్బంధం చేసి, వైసీపీ ఎమ్మెల్యేని ఎలా అనుమతించారు?

ప్రకాశం జిల్లా కొండెపి నియోజకవర్గంలోని పాకాల పంచాయతీ ఉపఎన్నిక జరుగుతుంటే, స్థానిక టీడీపీ ఎమ్మెల్యే బాల వీరాంజనేయస్వామిని గృహ నిర్బంధంలో పెట్టిన పోలీసులు మరో జిల్లాలో వైసీపీ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిని పోలింగ్ బూత్ దగ్గర ఎలా కూర్చోబెట్టారు? టీడీపీ ఎమ్మెల్యేని గ్రామంలోకి అడుగు పెట్టనివ్వని పోలీసులు, వైసీపీ ఎమ్మెల్యేని మాత్రం పోలింగ్ బూత్ లోకి తీసుకెళ్లడం సిగ్గుచేటు కాదా? సాదాసీదా స్థానిక సంస్థల ఉప ఎన్నికలో వైసీపీ ఇంతగా దిగజారితే రాష్ట్ర ఎన్నికల సంఘం, ఎన్నికల కమిషనర్ ఏం చేస్తున్నారు? రిటైరయ్యాక తమకు రాజకీయ పునరావాసం కల్పిస్తున్నారన్న కారణంతో అఖిల భారత సర్వీసు రూల్స్ ప్రకారం పనిచేయాల్సిన పోలీసులు, నిస్సిగ్గుగా జగన్‌రెడ్డి ప్రాపకం కోసం పనిచేయడం బాధాకరమని ఆనందబాబు తప్పుబట్టారు.

### వాలంటీర్లు ఓటర్లను ప్రలోభపెడుతుంటే ఎన్నికల కమిషన్ స్పందించదా?

సత్యసాయి జిల్లా హిందూపురంలో వాలంటీర్లు నేరుగా ఓటర్లను ప్రలోభపెట్టారు. వారి నిర్వాకానికి సంబంధించిన ఫొటోలు ప్రసార మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. (శ్వేత అనే వాలంటీర్ ఓటర్‌తో మాట్లాడుతున్న ఫోటోను, కదిరి నియోజకవర్గంలోని భావనచెరువులో హరి అనే వాలంటీర్, ఆళ్లగడ్డ నియోజకవర్గం కోట కందుకూరులో ఫక్రుద్దీన్ అనే వాలంటీర్, పంచాయతీ ఓటర్లను ప్రలోభపెడుతున్న చిత్రాలను ఆనంద్‌బాబు విలేకరులకు చూపించారు.) ఈ విధంగా వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గొని, అధికార పార్టీకి పనిచేస్తుంటే ఎన్నికల కమిషన్ స్పందించదా? వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గొనడానికి వీల్లేదని సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ చెప్పినా రాష్ట్ర ఎన్నికల సంఘం ఎందుకు చర్యలు తీసుకోదు? పోలీసులు, వాలంటీర్లతో డబ్బు, మద్యంతో పంచాయతీ ఓటర్లను ప్రలోభపెట్టి, మొక్కుబడిగా ఈ ఉప ఎన్నికలు నిర్వహించి గెలిచామని చెప్పుకోవడమే అధికార పార్టీ కుట్ర. ప్రజలు ఛీకొడుతున్నా కూడా తమపతనం కళ్లముందు కనిపిస్తున్నా కూడా, వైసీపీ ఇలాంటి చౌకబారు వ్యవహారాలతో గెలుపు కోసం వెంపర్లాడుతోంది. రెండేళ్లక్రితం జరిగిన పంచాయతీ ఎన్నికల్లోకూడా ఇంతకంటే దారుణంగా వ్యవహరించి, తామే ఎక్కువస్థానాలు గెలిచామని వైసీపీ చంకలు గుద్దుకుంది. అధికారపార్టీ, జగన్ రెడ్డి పని అయిపోయిందని తెలిసీ పోలీస్ వ్యవస్థ ఇంకా ఊడిగం చేయడం బాధాకరం. ప్రజలు ఈ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని నిర్ణయించుకున్నా పోలీస్ వ్యవస్థలో మార్పురాదా? ఈ ఉపఎన్నికల్లో కూడా చాలావరకు తామే గెలిచినట్టు వైసీపీ ప్రకటించేసుకుంది. అధికార మదంతో వ్యవస్థల్ని నొక్కిపెట్టి, త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కూడా గెలవచ్చని కలలు కంటున్న అధికారపార్టీకి ప్రజలు సరైన రీతిలో బుద్ధిచెబుతారని ఆనంద్ బాబు స్పష్టం చేశారు.

### ఎమ్మెల్యే బాల వీరాంజనేయస్వామి హౌస్ అరెస్టు దుర్మార్గం

తెలుగుదేశం పార్టీ నాయకుడు, కొండెపి ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామిని హౌస్ అరెస్టు చేయడం దుర్మార్గమని ఒక ప్రకటనలో ఆనంద్ బాబు విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి తీరు ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలివేటుగా మారింది. పంచాయతీ, వార్డు సభ్యున్ని కూడా గెలిపించుకోలేని దుస్థితిలో జగన్ రెడ్డి ఉన్నాడు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్న వైసీపీ నేతలను వదిలిపెట్టి టీడీపీ నేతలను ఏ విధంగా అరెస్టు చేస్తారు? స్థానిక ఎమ్మెల్యేకు స్థానికంగా తిరిగే హక్కు లేదా? దళిత ఎమ్మెల్యేకు ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు.

### ఏ అర్హతలు లేని ధర్మారెడ్డికి

# టీటీడీలో అత్యున్నత స్థానమా

### జగన్ సమాధానం చెప్పాలన్న వర్ల రామయ్య

అమరావతి: ఏ అర్హతలు లేని ధర్మారెడ్డిని ఎందుకు టీటీడీలో అంత అత్యున్నత స్థానం(ఈవో)లో పెట్టారో జగన్ సమాధానం చెప్పాలని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ.. హైందవులకు అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంపై ముఖ్యమంత్రి జగన్ చూపాల్సినంత ఆసక్తి చూపడం లేదన్నారు. తిరుమల విషయాలను ముఖ్యమంత్రి పదే పదే వివాదాస్పదం చేస్తున్నారు. జగన్ జన్మతహా క్రైస్తవుడు, క్రైస్తవ ధర్మాన్నే పాటిస్తారు.. అయినా హిందుత్వాన్ని కూడా సమానంగా చూడాలి. వైవీ సుబ్బారెడ్డి భార్య చేతిలో ఎప్పుడూ బైబిల్ ఉంటుందని, టీటీడీ ఛైర్మన్ పదవికి వైవీ సుబ్బారెడ్డి తగడని భక్తులు ఎంత మొత్తుకున్నా జనాల మాటను జగన్ బేఖాతరు చేశారు. ప్రస్తుత ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి నాస్తికుడు, గతంలో..నాది ఏ మతం కాదన్న .. ఆయనను ఛైర్మన్‌గా పెట్టారు. భూమన కరుణాకర్ రెడ్డి రాడికల్. ఎమర్జెన్సీలో అరెస్టయిన ఆయన్ని ఛైర్మన్‌గా చేసి భక్తులకు ఏం సందేశం ఇవ్వదలచుకున్నారు. హిందువుల ఆచారాల గురించి ధర్మారెడ్డికి పూర్తిగా తెలియవు. కుమారుడు చనిపోయిన పది రోజులకే ఎవరైనా దేవాలయంలోకి అడుగు పెడతారా? యేడాది వరకు ఆలయంలో అడుగు పెట్టరే! అయినా ధర్మారెడ్డి ఆలయంలోకి అడుగు పెట్టారు.



ముఖ్యమంత్రి జగన్‌కు టీటీడీ ఈఓ. ధర్మారెడ్డికి ఉన్న అవినాభావ సంబంధమేంటో ప్రజలకు తెలియాలి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు నుంచి ఆ కుటుంబ సేవల్లో పునీతుడవడంవల్లనే ధర్మారెడ్డికి ఆ పదవి దక్కిందనడంలో సందేహంలేదు. ధర్మారెడ్డి ప్రత్యేక సేవలు నచ్చి ఈవోగా పదవి ఇచ్చారేమో! ఢిల్లీ పెద్దల్ని ప్రసన్నం చేసుకోవడానికి జగన్ తరపున ధర్మారెడ్డి పనిచేసేవారు, అందుకే పెద్దలకు తరచుగా టీటీడీ ప్రసాదాలు పంపేవారు. తిరుమల తిరుపతి దేవస్థానం డబ్బులతో స్వాములు ఢిల్లీ వెళ్లి దేవాలయ ధనం దుర్వినియోగం చేస్తున్నారు. రోజా తిరుమల తిరుపతి ప్రసాదాలు ఢిల్లీకి పంపడంలో మతలబేంటో తెలియాలి. పీఠాధిపతులు, మత పెద్దలు వాస్తవాలు గ్రహించాలి.. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను కాపాడాలి. తిరుమలలో చిరుతల సంచార విషయంలో ఈఓ ధర్మారెడ్డి పూర్తిగా ఫెయిల్ అయ్యారు. భక్తుల భద్రతకు అని చెప్పి తిరుమల భక్తులకు ఇచ్చిన కర్రలపై జగన్ బొమ్మలు వేసుకోవడం.. స్వామి వారిని అవమానించడమే. ఎర్రచందనం దొంగల ధాటికి చిరుతలు బయటికి వచ్చి అమాయకుల ప్రాణాలు తీస్తున్నాయి. వీటన్నింటికి కారణం తిరుమల భద్రత లోపించడమేనని వర్ల విమర్శించారు.

ఎంపీ రఘురామకృష్ణ రాజు కస్టోడియల్ టార్చర్ విషయంలో సికింద్రాబాద్ మిలటరీ హాస్పిటల్ వైద్యులను ధర్మారెడ్డి ప్రభావితం చేశారని అంటున్నది నిజం కాదా? వివేకానందరెడ్డి హత్య తరువాత ఆయన కుమార్తె సునీతకు కేంద్ర ఎన్నికల కమిషనర్ వద్దకు, కేంద్ర హోంమంత్రి వద్దకు తీసుకొని వెళ్లింది ఈ ధర్మారెడ్డే. ఆ పదవుల్లో ఉండేందుకు తగని టీటీడీ ఈవో, ఛైర్మన్ లను వెంటనే ఆ పదవుల నుండి తొలగించాలని తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని వర్ల రామయ్య స్పష్టం చేశారు.



తిరువూరు టీడీపీ మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ కుమారుడి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు.

# టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి

### శనివారం భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టిన గొట్టిపాటి రవికుమార్



అద్దంకి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం మండలంలోని మక్కెనవారి పాలెం గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీమేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామాలలో చేసిన అభివృద్ధి తప్ప గడిచిన నాలుగేళ్ళ లో చేసింది ఏమిలేదన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం, మన బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం నారా చంద్రబాబు నాయుడుకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం సంతమాగులూరు మండలం మిన్నెకల్లు గ్రామంలో చిరుమామిళ్ళ వెంకట ప్రసాద్, వెంకటలక్ష్మీ దంపతుల కుమార్తె వెంకట పూజవివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వ దించారు. మిన్నెకల్లు గ్రామంలో వట్టికుండ వెంకట నారాయణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించారు. కామేపల్లి గ్రామానికి చెందిన గాడిపర్తి శ్రీనివాసరావు, ఉమా దేవి కుమారుడు గోపిశంకర్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మక్కెనవారిపాలెం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యులు మిరియాల శ్రీనివాసరావు నూతన గృహప్రవేశానికి హాజరయ్యారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికుల సమ్మె

**- 850 గ్రామాలకు నిలిచిపోయిన తాగునీటి సరఫరా**

అనంతపురం (చైతన్యరథం) : ఉమ్మడి అనంతపురం జిల్లాలో శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు శుక్రవారం అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగారు. వేతనాలు, పెండింగ్ బకాయిలు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలనే డిమాండ్లపై సమ్మెకు దిగటంతో అర్ధరాత్రి నుంచి తాగునీటి సరఫరా పంపులు బందయ్యాయి. కళ్యాణదుర్గం, రాయదుర్గం, హిందూపురం, మడకశిర నియోజకవర్గాల్లోని 850 గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. ఆరు నెలలుగా జీతాలు చెల్లించడం లేదన్న కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ ఆందోళనలు పట్టించుకోకపోవడంతో తాగునీటి పంపులు బంద్ చేశామన్నారు. డిమాండ్లు నెరవేర్చే వరకు ఆందోళన విరమించేది లేదని ప్రకటించారు.

## వైసీపీకి అనుకూలంగా వాలంటీర్ల ప్రచారం

నంద్యాల (చైతన్యరథం) : పంచాయతీ ఉప ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలంగా వాలంటీర్లు బహిరంగంగానే పని చేశారు. నంద్యాల జిల్లా కోట కందుకూరులో వైసీపీకి అనుకూలంగా వాలంటీర్లు ఓటరు స్లిప్‌లు పంచారు. స్లిప్‌లు రాస్తున్నవారి వీడియోలను టీడీపీ నాయకురాలు, మాజీ మంత్రి అఖిలప్రియ విడుదల చేశారు. ఆ వీడియోలను ఉన్నతాధికారులకు పంపివచినట్లు తెలిపారు.

హిందూపూర్ : సత్యసాయి జిల్లాలో స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో వాలంటీర్లు అత్యుత్సాహం చూపించారు. పోలింగ్ కేంద్రాల చుట్టూ తిరుగుతూ వైసీపీ తరపున ప్రచారం నిర్వహించారు. వైసీపీ మద్దతిచ్చిన సర్పంచ్ అభ్యర్థికి ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న వాలంటీర్‌ను చలివెందుల గ్రామంలో స్థానికులు అడ్డుకున్నారు. వైసీపీ నేతలు అక్కడికి చేరుకుని వాలంటీర్లకు మద్దతుగా గొడవకు దిగారు. వైసీపీ నేతలకు, స్థానికులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది.

## ఎమ్మెల్యే డోలా హౌస్ అరెస్ట్



ప్రకాశం (చైతన్యరథం) : సింగరాయకొండ మండలం పాకల సర్పంచ్ ఉపఎన్నిక సందర్భంగా కొండెపి టీడీపీ ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఆయన ఇంటి వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిని స్వేచ్ఛగా వదిలేసి, తనను మాత్రం అడ్డుకుంటున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇలా ఉంటే పాకలలో పోలింగ్ సందర్భంగా వివాదం తలెత్తటంతో ఏడుగురు టీడీపీ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలియజేస్తూ... గుంటూరు నుంచి సైకిల్ పై విజయవాడకు బయలుదేరిన టీడీపీ సీనియర్ కార్యకర్త

# దళిత యువకుడికి పోలీసుల చిత్రహింసలు

**- మంచినీరు అడిగితే మూత్రం తాగమన్నారన్న బాధితుడు**

రాజమండ్రి : తూర్పుగోదావరి జిల్లాలో ఓ దళిత యువకుడిపై పోలీసులు కర్కశంగా వ్యవహరించారు. విచారణ పేరుతో దళిత యువకుడ్ని చిత్ర హింసలకు గురిచేశారంటూ కడియం పోలీసులపై కుటుంబ సభ్యులు ఆరోపించారు. మహిళ అదృశ్యం కేసులో విచారణ పేరుతో పోలీసుల చేతుల్లో చిత్రహింసలకు గురైన దళిత యువకుడు ఆసుపత్రిలో చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యాడు. విచారణ పేరుతో కడియం ఎస్‌ఐ శివాజీ, మరికొందరు పోలీసులు తనను తీవ్రంగా కొట్టాడని దళిత యువకుడు వెంకటప్రసాద్ ఆరోపించాడు. మంచినీరు అడిగితే మూత్రం తాగమన్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.



కాగా ఫిర్యాదు చేయకుండా రాజీ చేసేకునేందుకు ఎంత మొత్తం కావాలో అడగాలని పోలీసులు ఫోన్ చేసి అడిగారని బాధితుడి భార్య శిరీష ఆరోపించింది. కడియం మండలంలో ఇటీవల ఒక మహిళ అదృశ్యమైందంటూ పోలీసులకు ఫిర్యాదు అందింది. దీనిపై వాగల్లు మండలం కుంకుడుపల్లికి చెందిన వెంకట ప్రసాద్ అనే దళిత యువకుడిని కడియం పోలీసులు ఈ నెల 17న తీసుకువెళ్లారు. విచారణ పేరుతో అతడిని చిత్రహింసలకు గురిచేసి, తరువాత ఆసుపత్రికి తీసుకెళ్లారనే ఆరోపణలు వచ్చాయి.

బాధిత దళిత యువకుడ్ని ఏపీ పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు పరామర్శించారు. దళిత యువకుడిని పోలీస్ స్టేషన్‌లో తీవ్రంగా కొట్టి చిత్రహింసలకు గురిచేసిన కడియం ఎస్‌ఐ శివాజీతో పాటు మిగిలిన పోలీసులును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలన్నారు.

## మహిళలు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

కావలి (చైతన్యరథం) : మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా గెలవాలని ఆశీర్వదించిన పసుపుతాళ్లను మహాశక్తి మహిళా నేతలకు అందించారు. దగదర్తి మండలం, అనంతవరం పంచాయతీలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం మహాశక్తి మహిళలు మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ.. వాకిళ్ళకు మహాశక్తి స్టిక్కర్లు అతికిస్తూ తెలుగుదేశం పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు ప్రకటించినటువంటి మినీ మేనిఫెస్టోలో మహిళలకు ఉన్న సౌలభ్యాలను అందరికీ అర్థమయ్యేలా వివరించారు. చంద్రబాబుని గెలిపించుకోవడమే మహాశక్తి ధ్యేయమని అభివర్ణించారు. మహిళల ప్రోత్సాహంతో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహాశక్తి మహిళా నేతలు కొల్లూరు అశ్విని, గోళ్ళ అమర జ్యోతి, రాపూరి రాధమ్మ మరియు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పోడమేకల కొండయ్య, నరహరి హరిబాబు, పడమేకల హరీష్, మంద సీనయ్య, గద్దం మస్తానయ్య, గోపసాని అనిల్, అడప లక్ష్మయ్య, నున్న కొండయ్య, గోపసాని పెంచలయ్య, అడప వెంకట్రావు, ఘటాల మాల్యాద్రి, ఎగురి ప్రవీణ్ బాబు, మంద రమణయ్య, కొత్త సందీప్, కర్ర వంశి, కర్ర వంశి, బత్తల మాల్యాద్రి, వంటేరు రత్తయ్య, బత్తల మల్లి, గోపసాని సీనయ్య, ఘటాల లక్ష్మి, రజిని, కరణం పద్మ, బద్దిపూడి ఎస్తేరు రాణి, మంద వాత్సల్య, మంద ప్రమీల, తోట పద్మ, మంద రమణమ్మ, బద్దిపూడి లక్ష్మి, నాగరాజమ్మ, బందెల లక్ష్మీకాంతమ్మ, బద్దిపూడి సుబ్బమ్మ, మంజుల, కర్ర సలోమి, ఝాన్సీ, మంచు ప్రమీల, నున్న లక్ష్మి, గోపసాని మాధవి మరియు అధిక సంఖ్యలో మహిళలు, చిన్నారులు ఉన్నారు.



## లోకేషుడుకి సైకిల్ గజమాల



**- వినూత్న రీతిలో స్వాగతం పలికిన దూండీ రాకేష్**

విజయవాడ (చైతన్యరథం) : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యంగా సాగిస్తున్న యువగళం పాదయాత్ర శనివారం ఉమ్మడి కృష్ణా జిల్లాలోకి ప్రవేశించిన నేపథ్యంలో విజయవాడ వన్ టౌన్ వినాయకుడి గుడి వద్ద భారీ వెండి మాలతో విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి ఆహ్వానించిన తెలుగు వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు దూండి రాకేష్ స్వాగతం పలికారు. దీంతో పాటు తెలుగుదేశం పార్టీ చిహ్నమైన సైకిల్‌తో భారీ గజమాలను ఏర్పాటు చేసి టీడీపికి రెండు చక్రాలు ఒకటి సంక్షేమం, మరొకటి అభివృద్ధి అని తెలిపే విధంగా సైకిల్ గజమాల రూపొందించి లోకేష్ కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విజయవాడ మాజీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వక్కలగడ్డ భాస్కర్‌రావు, వస్త్రలత అధ్యక్షులు పొలిటి జగన్మోహన్, వస్త్రాలత మాజీ అధ్యక్షులు చింతలపూడి రఘురాం, గొల్లపూడి మార్కెట్ అసోసియేషన్ సభ్యులు జాలాది వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య నాయకులు వీవీకే నరసింహారావు, మాజీ కార్పొరేటర్ నూకల నాగేశ్వరరావు, కృష్ణవేణి మార్కెట్ సభ్యులు ప్రసాద్, కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను వివరిస్తున్న వెలగపూడి రామకృష్ణ



విశాఖపట్నం తూర్పు (చైతన్యరథం): నియోజకవర్గంలోని 20 , 21 వ వార్డులో చిన్న వాల్తేర్ పీతల వీధి కోన వీధి నేతాజీ వీధి రజక వీధి, కొరియా వీధి పరిసర ప్రాంతాల్లో తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు తన పాదయాత్ర ద్వారా టీడీపీ ప్రకటించిన భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాల ద్వారా వివరించడం జరిగినది. వైయస్సార్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ప్రజలకు వివరిస్తూ రానున్నటువంటి 2024 ఎలక్షన్లలో తమ ఓటు ద్వారా చంద్రబాబు నాయుడుని బరపరచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 20 వార్డు అధ్యక్షులు బైరెడ్డి పోతన రెడ్డి 21వ వార్డు నాయకుల పీతల అవినాష్, పీతల మూర్తి ,ఎన్ వెంకట్రావు, ఎన్ వి చిన్ని, మురళి, మంగరాజు, మదిన రామ్ రెడ్డి, కంభం శివ తదితరులు పాల్గొన్నారు.

## జన సునామిని తలపిస్తున్న యువగళం పాదయాత్ర

- గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ



గుంటూరు (చైతన్యరథం) : యువనేత నారా లోకేష్ ఉమ్మడి గుంటూరు జిల్లాలో జరిగిన యువగళం పాదయాత్ర ముగించుకొని కృష్ణా జిల్లాలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో తెలుగుయువత విద్యార్థి నాయకులు భారీగా తరలి వచ్చి ప్రకాశం బ్యారేజి పైన యువనేతకు మద్దతుగా విజయవాడ వరకు పాదయాత్రలో పాల్గొని ఘనంగా వీడ్కోలు పలికారు.

## యువగళం ప్రభంజనం



- మొహమ్మద్ నసీర్

గుంటూరు (చైతన్యరథం): యువగళం పాదయాత్ర గుంటూరు జిల్లా ముగింపు సందర్భంగా గుంటూరు తూర్పు నుండి మొహమ్మద్ నసీర్ భారీ ర్యాలీ గ బయలుదేరి లోకేష్ కు ప్రకాశం బ్యారజీ వద్ద విడుకోలు పలికారు. ఈ సందర్భంగా భారీ ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్ సైకో పాలనా అంటామొందించాలని అని కోరుకుంటుంటున్న ప్రతి వక్కరు లోకేష్ యువగళంలో భాగస్వామ్యం అవుతు జనంగళంగా మారిందని నసీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అశోక్, భారతి, ఉస్మాన్, జమీర్, సలీం, మాజహర్,గుడిమెట్ల దయారత్నం, గుడిపల్లి వాణీ, ఆంజనేయ ప్రసాద్, కరీముల్లా, రమేష్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.



కదిరి నియోజవర్గ తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన 30మంది యువకులు



యువగళం పాదయాత్ర శనివారం 2500 కిలోమీటర్లు మైలురాయికి చేరుకుంటున్న శుభ సందర్భంగా రాష్ట్ర ప్రజల తరపున నారా లోకేష్‌కి కన్నా లక్ష్మీనారాయణ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సవ్యాంధ్రుల భవిష్యత్తు కోసం అలుపెరగని పోరాటం చేస్తూ, అధికార వైసీపీ అరాచకాలకు చరమగీతం పాడేందుకు లోకేష్ చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి భారీ స్పందన లభిస్తోందన్నారు.

# 25 న పులిగడ్డ సత్యాగ్రహ దీక్ష విజయవంతం చేద్దాం



- పులిగడ్డ ఆక్విడెక్ట్ ప్రాధాన్యత ప్రభుత్వానికి చాటిచెబుదాం
- టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో మండలి బుద్ధప్రసాద్ విజ్ఞప్తి

అవనిగడ్డ (చైతన్యరథం) : ఈ నెల 25వ తేది మధ్యాహ్నం రెండు గంటలకు పులిగడ్డ అక్విడెక్టుపై సామూహిక సత్యాగ్రహం విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ పూర్వపు ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. బుద్ధప్రసాద్ మాట్లాడుతూ దివిసీమ రైతుపోరు బాటకు రైతు సోదరులు అందరూ తరలి వచ్చి మన ఊరు, మన ప్రాంతాన్ని కాపాడుకుందామని కోరారు. దివిసీమ జీవనాడి అయిన పులిగడ్డ అక్విడక్ట్ దయనీయ స్థితిలో ఉందని, అక్విడక్టు శాశ్వత పరిరక్షణ చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా ఏప్రిల్ నెలలోనే మరమ్మత్తులు పూర్తి చేశామని చెప్పడం, ఆ తర్వాత ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పులిగడ్డ వచ్చి అక్విడక్ట్ మరమ్మత్తుల కోసం సుమారు 54 లక్షలకు టెండర్ పిలిస్తే సదరు కాంట్రాక్టర్ కేవలం కేవలం 4 లక్షల రూపాయల పనులు మాత్రమే జరిగాయని చెప్పారని, అది కూడా పనులను పరిశీలించకుండా చెప్పి కాంట్రాక్టర్ ని, స్థానిక ప్రజాప్రతినిధులను భుజాన వేసుకునే ప్రయత్నం చేసారని చెప్పారు. అదేవిధంగా పట్టిసీమలో నీరు ఉన్నప్పటికీ వాటిని విడుదల చేయకుండా దివి ప్రాంత రైతులకు వంతుల వారిగా సాగునీటిని విడుదల చేయడం పట్ల రైతుల పట్ల ఎంత ప్రేమ ఉందో తెలుస్తుంది అన్నారు. గుండేరు, రత్నకోడు మేజరు డ్రైనేజీతో పాటు మైనర్ డ్రయిన్లను ఆధునీకరించి ముంపుబారి నుండి కాపాడాల్సి ఉందన్నారు. అవుట్ ఫాల్ స్లూయిజులను పునఃనిర్మాణం చేయాల్సి ఉందన్నారు. సముద్రపు కట్ట, ఏటికట్టల పునఃనిర్మాణం నిధులు కేటాయించి తీరగ్రామాలను ప్రకృతి వైపరిత్యాల నుండి రక్షించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. కోతకు గురవుతున్న పాతఎడ్లంక, ఎదురుమొండి, నాచుగుంట గ్రామాల పరిరక్షణ కోసం రివిట్మెంట్ చేయాల్సిన అవశ్యకత ఇప్పటికైనా పాలకులు గుర్తించాలని కోరారు. కోడూరు మండలంలో పంటకు నోచుకోని 4వేల ఎకరాల రైతులకు ఈ ప్రభుత్వం పంట నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. రైతులకు సాగునీటి కష్టాలు రాకుండా సక్రమంగా సాగునీరు అందించి రైతాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రస్తుత పాలకులు మరిచిపోయారన్నారు. ఈ డిమాండ్లతో ఈ నెల 25వ తేది మధ్యాహ్నం 2 గంటల నుంచి పులిగడ్డ వద్ద జరిగే సామూహిక సత్యాగ్రహ దీక్ష, దివిసీమ రైతు పోరుబాట కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి ఈ ప్రభుత్వం కళ్ళు తెరిపించాలని, తద్వారా పులిగడ్డ ఆక్విడెక్ట్ ప్రాధాన్యత తెలియ చేయాలని బుద్ధప్రసాద్ పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

**కరకట్ట పాదయాత్ర విజయవంతం**

సముద్రపు కరకట్ట పరిరక్షణ డిమాండుతో రెండు రోజుల పాటు కోడూరు, నాగాయలంక మండలాల్లో నిర్వహించిన పాదయాత్ర టీడీపీ నాయకుల అందరి సంపూర్ణ మద్దతుతో విజయవంతం అయిందని బుద్ధప్రసాద్ అన్నారు. సముద్రపు కరకట్ట పరిరక్షణ పాదయాత్రలో భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరికీ బుద్ధప్రసాద్ పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.

**లోకేష్ యాత్ర సక్సెస్ చేద్దాం:**

ఈ నెల 22న గన్నవరంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర, బహిరంగ సభకు అందరూ వెళ్లి, సభను జయప్రదం చేయాలని బుద్ధప్రసాద్ పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మోపిదేవి మండల జడ్పీటీసీ మెదబలిమి మల్లిఖార్జునరావు, చల్లపల్లి ఎంపీపీ కోట విజయ రాధిక, జిల్లా తెలుగు మహిళా అధ్యక్ష కార్యదర్శులు తలశిల స్వర్ణలత, పైడిపాముల కృష్ణకుమారి, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు బండే కనకదుర్గ, అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు, మోపిదేవి, చల్లపల్లి మండలాల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, మెండు లక్ష్మణరావు, బండే శ్రీనివాసరావు, నడకుదిటి జనార్ధనరావు, మోర్ల రాంబాబు, భావదేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయభాస్కర్, కొక్కిలిగడ్డ సర్పంచ్ జానకీ రాంబాబు, పెదపాలెం సర్పంచ్ దున్నా రాజేష్, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మద్దూరి కాంతారావు, టీడీపీ సీనియర్ నాయకులు రావి నాగేశ్వరరావు, రావి రత్నగిరి, బండే రాఘవ, కాగిత రామారావు, ఘంటసాల కన్నయ్య, చంద్ర వెంకటేశ్వరరావు, యలవర్తి ఆది, రైతు నాయకులు బావిరెడ్డి వెంకటేశ్వరరావు, షేక్ బాబావలి, తాడికొండ చిన్నా, లింగం బాబూరావు, బచ్చు రఘునాథప్రసాద్, మండలి రామమోహనారావు తదితరులు పాల్గొన్నారు

# టీడీపీ అభ్యర్థి కుండల జ్యోతిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే వర్మ



పిఠాపురం (చైతన్యరథం) : పంచాయతీ వార్డు మెంబెర్ ఎలక్షన్‌లో కొడవలి 12వ వార్డు నుండి తెలుగుదేశం పార్టీ మద్దతుదారుడు ముప్పనబోయిన మన్నియ్య వైసీపీ పై 13 ఓట్ల మెజారిటీతో నెగ్గారు. కొడవలి, చెందుర్తి గ్రామ తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీగా పిఠాపురం తెలుగుదేశం పార్టీకి విచ్చేసి మాజీ ఎమ్మెల్యే వర్మని కలిశారు. వర్మ ముప్పనబోయిన మునిబాబు, కుండల జ్యోతిని అభినందిస్తూ నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ కృతజ్ఞతలు తెలియజేస్తుందని అన్నారు. వర్మ మాట్లాడుతూ.. చెందుర్తి నుండి కుండల జ్యోతి, పొన్నాడ నుండి రాజాల రాజు ఏకగ్రీవంగా నెగ్గారు, నేడు కొడవలి 12 వ వార్డు నుండి ముప్పనబోయిన మన్నియ్య వైసీపీ పై అత్యధిక మెజారిటీతో నెగ్గడం జరిగింది. ఈ గెలుపుకు ముఖ్య సూచిక వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిచి, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం తథ్యం, అదే విధముగా పిఠాపురంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేసారు. చెందుర్తి, కొడవలి, పొన్నాడ గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ ఇంకా బలియంగా ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉలవ కాయల దేవేంద్రుడు, మడికి ప్రసాద్, కుక్కా మురళీ, గింజాల నాగేశ్వర రావు, పాలిపే బుల్లబ్బాయి, పల్లా ఏసుబాబు, పిల్లా చంద్రం, కుక్కా కృష్ణ, కుక్కా శ్రీను, తాడిపర్తి త్రిమూర్తులు, బోనబోయిన శివ, మట్ల శ్రీను, మల్లిపూడి భద్రరావు, పోలుమాటి చంటబ్బాయి, అరుగులు తాతీలు మరియు సకుమళ్ళ గంగాధర రావు, బర్ల అప్పారావు, జవ్వాది జోగేశ్వర రావు, మొల్లి మరిడి రాజు, నల్లా శ్రీను, మరియు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తలపై దాడులు

ఏలూరు (చైతన్యరథం) : ఏలూరు జిల్లా పెదపాడు మండలం వీరమ్మకుంట పంచాయతీ ఉప ఎన్నికల్లో ఘర్షణ జరిగింది. పోలింగ్ కేంద్రం వద్ద టీడీపీ కార్యకర్తలపై వైసీపీ కార్యకర్తలు దాడి చేశారు. పోలింగ్ కేంద్రం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. వైసీపీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి సమక్షంలోనే టీడీపీ కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డారు. మరోపక్క నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను వీరమ్మకుంటలోకి రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. అదే సమయంలో వైసీపీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరిని మాత్రం పోలింగ్ బూత్‌ల దగ్గరికి అనుమతించటం విమర్శలకు తావిచ్చింది.

## ఉదయగిరి వైసీపీలో రచ్చకెక్కిన విభేదాలు

నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలో అధికార వైసీపీలో వర్గ విభేదాలు రచ్చకెక్కాయి. గణేశ్వరపురంలో శనివారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైసీపీ నేతలు బహాబాహీకి దిగారు. మాజీ ఎంపీ మేకపాటి రాజగోపాల్ రెడ్డి వాహనాన్ని కొందరు నేతలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రెండు వర్గాల నాయకులను మేకపాటి మందలించారు.

విభేదాలు ఇలాగే కొనసాగితే ఇకపై మీ మండలానికి రానని అసహనం వ్యక్తం చేశారు.

## ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు నడకుదిటి



మచిలీపట్నం (చైతన్యరథం) : బందరు ప్రజల హృదయాల్లో నడకుధిటి నరసింహారావు చిరస్థాయిగా నిలిచిపోతారని, చరిత్ర ఉన్నంత కాలం బందర్ ప్రజలు నరసింహారావు సేవలు మర్చిపోలేరని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి నరసింహారావు 72వ జయంతి సందర్భంగా మచిలీపట్నం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సంస్మరణ సభలో కొల్లు రవీంద్ర పాల్గొని నివాళులర్పించారు. సామాన్యమైన కుటుంబంలో జన్మించిన నరసింహారావు అంచెలంచెలుగా ఎదిగి మచిలీపట్నం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిపోయారని అన్నారు. బందరు అభివృద్ధి కోసం బ్రతికున్నంత కాలం కృషి చేసిన వ్యక్తి నరసింహారావు అని అన్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉన్నప్పటికీ నరసింహారావుపై చిన్న అవినీతి మరకలేదన్నారు. నరసింహారావు స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రయమన్నారు. రాబోవు కాలంలో ఆయన ఆశయ సాధనకు కృషి చేసి తెలుగుదేశం పార్టీని అధికారంలో తీసుకొస్తామని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

## యువగళం పాదయాత్రకు తరలివెళ్లిన కార్యకర్తలు

- యేదుపాటి రామయ్య ఆధ్వర్యంలో యువనేత లోకేష్ కు స్వాగతం



విజయవాడ (చైతన్యరథం): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు విజయవాడ 42వ డివిజన్‌లోని టీడీపీ కార్యకర్తలు సంఘీభావం తెలిపేందుకు తరలివెళ్లారు. శనివారం యాత్ర విజయవాడ నగరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా తమ అభిమాన నేతకు స్వాగతం పలికేందుకు మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, యేదుపాటి వెంకట రమణిల ఆధ్వర్యంలో శ్రేణులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వాహన శ్రేణికి నేతలు జెండా ఊపి ప్రారంభించారు. 2024 ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడం ఖాయమని, ప్రజా సమస్యల పోరాటమే లక్ష్యంగా సాగుతున్న యువగళం పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందని యేదుపాటి రామయ్య తెలిపారు.

## రొద్దం మండలంలో 3వార్డు నందు టీడీపీ అభ్యర్థి గెలుపు



పెనుకొండ (చైతన్యరథం): రొద్దం మండల మేజర్ గ్రామపంచాయతీ 3వార్డు నందు జరిగిన ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఈశ్వరప్ప (61) ఓట్ల మెజార్టీతో గెలిచిన సందర్భంగా సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి బీకె.పార్థసారథిని కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం పార్థసారథిగారు మాట్లాడుతూ మన పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కష్టపడిన నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అంతేకాకుండా భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ విజయం కోసం ఇదే స్ఫూర్తితో పని చేసి మన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని రాష్ట్ర అభివృద్ధికి పునాదులు వేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రైతాంగానికి అండగా నేనున్నా!

- కాసుల కక్కుర్తి కైలే.. రైతు కష్టం కనిపించడం లేదా?
- మురివాడ డ్రైన్లో పూడిక తొలగింపునకు జేసీబీ అందించిన వర్ల కుమార్ రాజా..



పామర్రు (చైతన్యరథం) : రాష్ట్రంలో రైతు కంట కారే ప్రతి కన్నీటి చుక్క జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని సునామీలా తుడిచిపెట్టబోతోంది. రైతు కష్టాన్ని పట్టిం చుకోని పాలకులు ఉండడం అత్యంత దుర్మార్గమని పామర్రు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి వర్లకుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు నియోజకవర్గం పమిడి ముక్కల మండలం మురివాడ గ్రామంలో పూడుకు పోయిన డ్రైన్లలో తూడు, గుర్రపుడెక్క మట్టి తొలగిం పునకు జేసీబీలు అందించారు. రైతులు ముందుకు వచ్చి శ్రమదానం చేసుకుంటున్నారు. వారికి అండగా నిలుస్తూ మేము రైతుకు సహాయ పడుతున్నాం, ప్రోక్లైనర్ అందించాం. జేసీబీల ద్వారా డ్రైన్లు, శు భ్రం అవుతున్నపుడు రైతుల మొహంలో కనిపించే ఆనందం అమితమైన సంతోషం ఇస్తోంది. రైతులు అవస్థలు పడుతుంటే పట్టించుకునే తీరిక ఎమ్మెల్యేకు లేదా అని ప్రశ్నించారు. రైతుకు ఎల్లవేళలా అండగా నిలిచేది తెలుగుదేశమే అన్నారు. నియోజకవర్గంలోని ఏ గ్రామంలో రైతుకు ఎలాంటి సహకారం అవసరమైనా అందిం చేందుకు తాము సిద్ధంగా ఉన్నాం. రైతుని రక్షించు కున్నపుడే భావితరాలకు భవిష్యత్తు ఉంటుం దనే కనీస ఇంగితం ప్రస్తుత పాలకులకు లేకుండా పోయింది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 1700 ఎకరాలకు సాగు నీరు అందించే చంద్ర య్య డ్రైన్, రైవస్ డ్రైన్, ముదునూరు డ్రైన్ లలో పూడిక తొలగించడానికి ప్రభుత్వం ముందుకు రాకపోవడం దుర్మార్గం. ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి, ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్‌కు ఏమాత్ర మైనా బుర్ర పని చేస్తుంటే.. తక్షణమే రైతుల సమస్యలపై స్పందించి డ్రెయిన్లు శుభ్రం చేయాలి అని డిమాండ్ చేశారు. రైతులు అవస్థ లు పడుతుంటే ఎమ్మెల్యే గానీ, అధికారులు గానీ ఇటు గా వచ్చి చూసిన దాఖలాలు కూడా లేవు. జగన్ రెడ్డి దిగిపోతేగానీ రాష్ట్రంలో రైతులు బాగుపడే పరిస్థితి లేదు అన్నారు. ప్రభుత్వం పట్టించు కోకున్నా రైతుల కు మేం అండగా ఉంటాం. ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ దోచుకోవడం తప్ప రైతుని ఏనాడు ఆదుకొ న్నది లేదు. కనీసం అధికారులైనా తమ బాధ్యతగా డ్రైన్లలో పూడిక తొలగింపునకు సహకరించాలి అని కోరారు.

## కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో యువగళానికి తరలిన టీడీపీ శ్రేణులు




గుంటూరు (చైతన్యరథం): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుండి ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నుండి పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లాయి. పలు డివిజన్ల నుండి ఏర్పాటు చేసిన కార్లు, బస్సులు,బైక్ లకు కోవెలమూడి రవీంద్ర జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భముగా కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ, యువనేత నారా లోకేష్ పాదయాత్ర గుంటూరు జిల్లా దాటుతున్న సందర్భముగా ఆయనకు ఘనంగా వీడుకోలు పలికేందుకు తాము భారీగా బయలుదేరుతున్నామని, ఈ పాదయాత్రతో వైసీపీ ఓటమికి ఒక్కో అడుగుతో పడుతుందని కోవెలమూడి రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు.

## ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో పొంగూరు నారాయణ



నెల్లూరు (చైతన్యరథం): శనివారం నాడు నెల్లూరు అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గం , 13వ డివిజన్ పరిధిలోని ఎస్సీ సామాజిక వర్గం ప్రజలు అధికంగా ఉండే "వెలమ వారి దిన్నే " ప్రాంతంలో ప్రస్తుతం జరుగు తున్న గ్రౌండ్ లెవెల్ ఓటర్ వెరిఫికేషన్ అబ్జర్వేషన్‌లో స్వయంగా ఓటర్ లిస్టు చేతబట్టి ఇంటింటికి తిరిగి ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రి, నెల్లూరు నగర అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పొంగూరు నారాయణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి , నెల్లూరు నగర అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు షేక్ కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా లోకమంతా టీడీపీ పాలన కోసం ఎదురుచూస్తోంది

- మినీ మేనిఫెస్టో పథకాలు వారిని ఎంతగానో ఆకర్షిస్తున్నాయి
- జగన్ రెడ్డి పాలనకు వీడ్కోలు పలికేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు
- మహాశక్తి చైతన్య యాత్రలో తెలుగు మహిళలు



రాప్తాడు (చైతన్యరథం): రాష్ట్రంలో మహిళలంతా తెలుగుదేశం పార్టీ పాలన కోసం ఎదురు చూస్తున్నారని రాప్తాడు నియోజకవర్గం తెలుగు మహిళలు అన్నారు. టీడిపి మహిళా విభాగం చేపట్టిన మహాశక్తి చైతన్య యాత్ర రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం సింగంపల్లి పంచాయతీలో స్థానిక గ్రామ, మండల నాయకుల ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు తెలుగుదేశం పార్టీ ఇటీవల ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలో మహిళలకు సంబంధించిన పథకాలను ప్రజలకు వివరించారు.

ఇంటింటికి వెళ్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ముఖ్యంగా మహిళల కోసం నాలుగు అద్భుతమైన పథకాలను చంద్రబాబు రూపొందించారని అవి మహిళల జీవితాలను మార్చే విధంగా ఉన్నాయని అన్నారు. ఇందులో ముఖ్యంగా ప్రతి నెల 1500 రూపాయల పింఛన్ ముఖ్యమైనదని అన్నారు. అలాగే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఒక సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడం వంటి సంక్షేమ కార్యక్రమాల వలన వారికి ఎంతగానో ఉపయోగం కలుగుతుందన్నారు.

మరోవైపు పిల్లలను చదివించుకునేందుకు ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అమ్మకు వందనం పేరుతో ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఈ హామీలపై మహిళలు ఎంతగానో ఆకర్షితులవుతున్నారని అన్నారు. వైసిపి పాలనలో ఎక్కువగా ఇబ్బంది పడుతున్నది మహిళలలే నన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వారిని ఇంటికి పంపేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారని తెలుగు మహిళలు అన్నారు. వీటితోపాటు రైతులకు పెట్టుబడి కింద సంవత్సరానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం, యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించడం, అంతవరకు 3వేల రూపాయల నిరుద్యోగ భృతి కల్పించడం, బి.సి లకు ప్రత్యేక రక్షణ చట్టం మరికొన్ని ముఖ్యమైన హామీలని తెలుగు మహిళలు పేర్కొన్నారు...

## 9 నెలల చిన్నారికి బర్డ్ ఫ్లూ



రాంచీ: జార్ఖండ్‌లో బర్డ్ ఫ్లూ కలకలం సృష్టించింది. రామ్‌గఢ్ జిల్లాకు చెందిన ఓ తొమ్మిది నెలల చిన్నారికి బర్డ్ ఫ్లూ సోకింది. దీంతో ఆ చిన్నారికి వైద్యులు ప్రత్యేక చికిత్స అందిస్తున్నారు. జ్వరం, దగ్గు, శ్వాస సంబంధిత లక్షణాలతో 9 నెలల చిన్నారి రాజేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో చేరారని పీడియాట్రిక్స్ విభాగానికి చెందిన సీనియర్ డాక్టర్ రాజీవ్ మిశ్రా తెలిపారు.

చిన్నారి నాసల్ స్వాబ్‌ను సేకరించి జెనెటిక్స్ అండ్ జెనోమిక్స్ డిపార్ట్‌మెంటుకు పరీక్షల నిమిత్తం పంపించామన్నారు. అందులో బర్డ్ ఫ్లూ నిర్ధారణ అయిందని చెప్పారు. దీంతో చిన్నారిని ఇతరుల నుంచి వేరుచేసి ప్రత్యేకంగా చికిత్స అందిస్తున్నామని తెలిపారు.

కోవిడ్-19 నిబంధనలు పాటిస్తున్నామని తెలిపారు. దవాఖానలో ఈ ఏడాది ఇదే తొలి బర్డ్ ఫ్లూ కేసన్నారు.

## ఆగివున్న రైలులో అకస్మాత్తుగా చెలరేగిన మంటలు

- ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్‌లో భారీ అగ్నిప్రమాదం..



బెంగుళూరు : మరో రైలు ప్రమాదం ప్రయాణికుల్లో తీవ్ర కలకలం రేపింది. ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ - బెంగళూరు ఉద్యాన్ డైలీ ఎక్స్‌ప్రెస్ (రైలు)లో మంటలు చెలరేగాయి. రైలు ఇంజన్ నుండి పొగలు రావడాన్ని స్టేషన్ అధికారులు గమనించి, అలారం మోగించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. బెంగళూరు రైల్వే స్టేషన్‌లో ఆగి ఉన్న ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్ రైలులో శనివారం ఉదయం ఈ అగ్ని ప్రమాదం సంభవించింది. మంటలు వ్యాపించిన సమయంలో రైలులో ప్రయాణికులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

సౌత్ వెస్టర్న్ రైల్వే పీఆర్‌ఓ. అనీశ్ హెగ్డే తెలిపిన వివరాల ప్రకారం.. బెంగళూరులోని క్రాంతివీర సంగొల్లి రాయణ్ణ రైల్వే స్టేషన్‌లో ప్రమాదం జరిగింది. ఈ శనివారం ఉదయం 5.45 గంటలకు ప్లాట్‌ఫారమ్ నంబర్ 3పైకి చేరుకుంది ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్ రైలు. అగి ఉన్న ఈ రైలులోని బీ1, బీ2 బోగీలలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఉదయం సుమారు 7.10 గంటల సమయంలో అగ్నిప్రమాదం సంభవించింది. ఉదయం సుమారు 7.35 గంటలకు అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపు చేశారు. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు.

# రతన్ టాటాకు 'ఉద్యోగ్ రత్న' అవార్డు ప్రదానం



ముంబై : మహారాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక ఉద్యోగ్ రత్న అవార్డును ఈ ఏడాది ప్రారంభించింది. మహారాష్ట్ర భూషణ్ అవార్డు చరిత్రను కొనసాగిస్తూ ఈ అవార్డును ప్రభుత్వం చేసింది. ప్రముఖ వ్యక్తులకు అందించే రాష్ట్ర ప్రభుత్వ అత్యున్నత అవార్డు ఇది. ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్ టాటా కు మహారాష్ట్ర ప్రభుత్వం "ఉద్యోగ్ రత్న" అవార్డు ప్రదానం చేసింది. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్య మంత్రులు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్‌లు శుక్రవారంనాడు రతన్ టాటాకు ఆయన నివాసంలో ఈ అవార్డు అందజేశారు. అనారోగ్యం కారణంగా ఆదివారం అవార్డుల ప్రదానోత్సవానికి ఆయన హాజరు కాలేనందున స్వయంగా ఇంటికి వెళ్లి ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ పురస్కారాలను వాణిజ్య, పారిశ్రామిక, విద్య, రియల్ ఎస్టేట్, పర్యాటకం, ఆర్థిక సేవలు, ఫ్యాషన్, ఎలక్ట్రానిక్స్, వ్యవసాయం, బ్యాంకింగ్, ఐటీ, ఫుడ్స్, హెల్త్‌కేర్, తదితర రంగాల్లో మహారాష్ట్ర అభ్యున్నతికి గణనీయంగా సేవలందించిన వారికి అందజేస్తారు.

**దేశానికి టాటా సేవలు అసామాన్యం**

రతన్ టాటా, టాటా గ్రూప్ దేశానికి విశిష్ట సేవలు అందించినట్టు అవార్డు ప్రదానం సందర్భంగా ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ప్రశంసించారు. మహారాష్ట్ర ప్రభుత్వం అందించిన అవార్డును స్వీకరించినందుకు రతన్ టాటాకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆఫ్రికన్ స్వైన్‌ఫ్లూ కలకలం..

- అప్రమత్తమైన అధికారులు..
- వాటిని చంపాలంటూ ఆదేశం



కేరళ : భూమిపై మానవ మనుగడ గండంగా మారుతున్న వైనం. కాలానికి అనుగుణంగా భయంకరమైన వ్యాధులు పుట్టుకొస్తున్నాయి. కొన్ని మానవ తప్పిదాల వల్ల అయితే, మరికొన్ని జంతువుల వల్ల సంభవిస్తున్నాయి. తాజాగా కేరళలో ఆఫ్రికన్ స్వైన్‌ఫ్లూ వ్యాప్తి చెందుతున్నట్టు తేలింది. అక్కడ ఉన్న పందుల కారణంగా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుందని తెలుసుకున్న అధికారులు వెంటనే అప్రమత్తమై, అరికట్టే చర్యలు మొదలుపెట్టారు.

ఉత్తర కేరళ జిల్లాలోని కనిచర్ గ్రామంలో మలయంపాడి వద్ద ఉన్న పొలంలో ఈ స్వైన్‌ఫ్లూని నిర్ధారించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఈ ఫ్లూని నిర్ధారించడంతో.. జిల్లా కలెక్టర్ అక్కడి రెండు పొలాల్లో ఉన్న పందుల్ని చంపాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు.. ఆ ప్రాంతంతో పాటు సమీపంలోని 10 కిలోమీటర్ల పరిధిలో మరో పొలంలోని పందుల్ని సైతం చంపేసి, వాటి మృతదేహాల్ని పూడ్చాల్సిందిగా ఆదేశించారు.

ఈ ప్రాంతంలో చాలాకాలం నుంచి పందుల్ని పెంచుతున్నారు. అయితే.. ఇక్కడ ఆఫ్రికన్ స్వైన్ ఫ్లూ వచ్చిన తరుణంలో ఒక కిలోమీటరు విస్తీర్ణంలో ఇన్‌ఫెక్షన్‌ను గుర్తించారు. దీంతో.. ఈ ప్రాంతాన్ని వ్యాధి సోకిన ప్రాంతంగానూ, అలాగే 10 కిలోమీటర్ల వ్యాసార్థాన్ని వ్యాధి నిఘా జోన్‌గానూ అధికార వర్గాలు ప్రకటించాయి. ఇక్కడ పంది మాంసం పంపిణీ, అమ్మకం, ఇతర ప్రాంతాలకు రవాణా చేయడాన్ని మూడు నెలల పాటు నిషేధించారు. గత రెండు నెలల్లో పందులను ఇతర పొలాలకు తరలించారో లేదో నిర్ధారించేందుకు అత్యవసరంగా నివేదిక ఇవ్వాలని స్థానిక అధికారులను జిల్లా విపత్తు నిర్వహణ అథారిటీ చైర్మన్ కలెక్టర్ కోరారు.

ఈ ఫ్లూ వ్యాప్తి చెందితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుంది కాబట్టి, ఇది వ్యాప్తి చెందకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని వెటర్నరీ అధికారికి ఆదేశాలు జారీ చేశారు.

## దేశ రాజధానిలో కుండపోత వర్షం



ఢిల్లీ : దేశరాజధాని ఢిల్లీలో మళ్లీ కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఢిల్లీతో ఎన్‌సీఆర్ పరిధిలో కూడా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. గుర్‌గ్రామ్‌లో భారీ వర్షాల కారణంగా జనజీవితం స్తంభించింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇళ్లలోకి వరదనీరు ప్రవేశించడంతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుర్‌గ్రామ్ -ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ హైవే నీట మునిగింది. దీంతో వందలాది వాహనాలు వరదనీటిలో చిక్కుకున్నాయి. ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోవడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. బస్సులు కూడా వరదనీటిలో చిక్కుకుపోవడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. కొన్ని కార్లు నీటిలో మునిగిపోయాయి. అటు ఢిల్లీ-రోహతక్ రోడ్డు నీట మునిగింది. ఢిల్లీ ఔటర్‌రింగ్‌రోడ్డు , బహదూర్ ఘర్ రోడ్‌లో కూడా ప్రయాణికుల కష్టాలు పెరిగాయి. అటు వాతావరణ శాఖ ఢిల్లీలో ఎల్లో అలెర్ట్ జారీ చేయడంతో ప్రజలు బిక్కుబిక్కుమని గడుపుతున్నారు.

## వరద సహాయక చర్యల్లో పాల్గొన్న మంత్రిని పాము కాటేసింది



చండీగఢ్: వరద సహాయక చర్యల్లో పాల్గొన్న మంత్రిని ఒక పాము కాటేసింది . దేవుడి దయ వల్ల తన ఆరోగ్యం బాగానే ఉన్నదని తెలిపారు. పంజాబ్‌లోని రూప్‌నగర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. భారీ వర్షాల వల్ల పలు ప్రాంతా లను వరద లు ముంచెత్తాయి. ఆ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి హర్జోత్ సింగ్ బైన్స్ ఈ నెల 15న తన నియోజకవర్గంలో జరిగిన వరద సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన కాలుపై పాము కాటేసింది. ఈ నేపథ్యంలో ఆయన హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.కాగా, మంత్రి హర్జోత్ సింగ్ ఈ విషయాన్ని ఎక్స్ (ట్విట్టర్) ద్వారా తెలిపారు.

# వారణాసి బరిలో మోదీపై, ప్రియాంక గాంధీ వాద్రా

- మోదీపై విజయం సాధించనున్న ధీమా
- అమేథీ నుంచి కానీ, వారణాసి నుంచి కానీ పోటీ చేసే అవకాశం ఉంది
- శివసేన- యూబీటీ ఎంపీ ప్రియాంక చతుర్వేది



న్యూఢిల్లీ : 2024 లోక్ సభ ఎన్నికల్లో మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలనే లక్ష్యంతో 26 పార్టీలు కలిసి ఇండియా కూటమిగా ఏర్పాటైన సంగతి తెలిసిందే. ఈ కూటమిలో భాగస్వామి అయిన శివసేన-యూబీటీ ఎంపీ ప్రియాంక చతుర్వేది శనివారం మాట్లాడుతూ, రానున్న లోక్ సభ ఎన్నికల్లో వారణాసి బరిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ వాద్రా పోటీ చేస్తే, ప్రియాంక విజయం సాధిస్తారని శివసేన-యూబీటీ ఎంపీ ప్రియాంక చతుర్వేది చెప్పారు. ఈ స్థానం నుంచి మోదీ రెండుసార్లు గెలిచిన సంగతి తెలిసిందే. ఉత్తర ప్రదేశ్‌లో ఉన్న 80 లోక్ సభ స్థానాల్లో ఇదొకటి. ప్రియాంక గాంధీ వాద్రా కోరుకుంటే ఉత్తర ప్రదేశ్‌లోని అమేథీ నుంచి కానీ, వారణాసి నుంచి కానీ పోటీ చేయవచ్చునన్నారు. ఆమె కచ్చితంగా విజయం సాధిస్తారన్నారు.

తమ కూటమి పార్టీలు ముందడుగు వేసి పోరాడుతున్నాయన్నారు. తమ కూటమి ప్రభావం, పలుకుబడి పెరుగుతున్నాయనడానికి నిదర్శనం మోదీ పార్లమెంటులోనూ, ఎర్ర కోటపైన తమపై విమర్శలు గుప్పించడమేనని తెలిపారు. బీజేపీయేతర పార్టీలు 26 కలిసికట్టుగా ఉన్నాయని, వాటి ఎమ్మెల్యేలు, ఎంపీలు కలిసికట్టుగా పోరాడతారని చెప్పారు.

ఈ పోరాటంలో వారి ఓట్లన్నీ కలుస్తాయని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేతో తమ కూటమి హెూరాహెూరీగా పోరాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. సీట్ల కేటాయింపుపై ఏకాభిప్రాయం గురించి ప్రశ్నించినపుడు ప్రియాంక చతుర్వేది స్పందిస్తూ, సమయం వచ్చినపుడు దీని గురించి వెల్లడిస్తామన్నారు. వారణాసి స్థానానికి ప్రియాంక గాంధీ వాద్రా సరైన అభ్యర్థి అని చర్చల సందర్భంగా నిర్ధరణ అయితే, శివసేన-యూబీటీ అదేవిధంగా ఇండియా కూటమి ఆమెను సమర్థిస్తాయన్నారు.

## అమెరికాలో ఆగిన తైవాన్ ఉపాధ్యక్షుడు

- కన్నెర చేసిన డ్రాగన్
- ద్వీపకల్పం చుట్టూ మిలిటరీ డ్రిల్స్..!



బీజింగ్ : తైవాన్ ద్వీపం చుట్టూ శనివారం చైనా సైనిక విన్యాసాలు చేపట్టింది. మిలటరీ డ్రిల్స్ నిర్వహిస్తూ పరాగ్వే పర్యటనకు వెళ్లిన తైవాన్ ఉపాధ్యక్షుడు విలియం లాయ్.. తిరుగు ప్రయాణంలో మార్గమధ్యంలో అమెరికాలో రెండు చోట్ల ఆగడం చైనాకు కోపం రావడానికి కారణాలని తెలుస్తున్నది. శాశ్వత స్వతంత్ర దేశంగా ప్రకటించుకునేందుకు అమెరికా, ఇతర విదేశీ శక్తులతో కలిసి పని చేయాలని భావిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని తైవాన్‌ను చైనా హెచ్చరించింది. చైనా సైనిక విన్యాసాలను తైవాన్ ఖండించింది. వచ్చే జనవరిలో జరిగే తైవాన్ అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసే వారిలో విలియం లాయి ముందు వరుసలో ఉన్నారు. పరాగ్వే నుంచి తైవాన్ తిరుగు పయనంలో మధ్యలో అమెరికాలో ఆగారు. అమెరికాలో బ్లూంబర్గ్ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'తైవాన్ స్వతంత్ర దేశం' అని విలియం లాయి ప్రకటించుకున్నారు. ఈ నేపథ్యంలో విలియం లాయిని 'వేర్పాటువాది'.. సమస్యాత్మక వ్యక్తిగా చైనా పరిగణిస్తున్నట్లు తెలుస్తున్నది. తైవాన్ నుంచి అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నా.. తైవాన్‌ను తాము ప్రజాతంత్ర యుతంగా పాలిస్తున్నట్లు చైనా వాదిస్తున్నది.



చైనా సైన్యం తూర్పు ప్రాంత కమాండ్ ఆధ్వర్యంలో తైవాన్ ద్వీపకల్పాన్ని చుట్టుముట్టింది. సైనిక, నావికా విన్యాసాలు నిర్వహించింది. ద్వీపకల్పం చుట్టూ పెట్రోలింగ్ చేసేందుకు సిద్ధమని ప్రకటించింది. మరోవైపు తమ భూభాగంలోకి శనివారం ఉదయం నుంచి 42 చైనా యుద్ధ విమానాలు, ఎనిమిది యుద్ధ నౌకలు చొచ్చుకు వచ్చాయని తైవాన్ రక్షణశాఖ ఆరోపించింది. తామూ యుద్ధ నౌకలను, యుద్ధ విమానాలను మోహరిస్తామని ప్రకటించింది. 26 యుద్ధ విమానాలు తైవాన్ జలసంధిని దాటి లోపలకు చొచ్చుకుకు వచ్చాయని ఆరోపించింది.

## త్వరలో భేటీకానున్న ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్

- వేదిక కానున్న దక్షిణాఫ్రికా
- మరోవైపు బ్రిక్స్‌లో చేరేందుకు 25 దేశాల దరఖాస్తులు చేసుకున్నాయి



ఢిల్లీ : ప్రధాని నరేంద్రమోడీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మరోసారి భేటీకాబోతున్నారు. దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో ఈ నెల 22 నుంచి 24 వరకు జరగనున్న బ్రిక్స్ సదస్సు అందుకు వేదిక కానుంది. జోహెన్నెస్‌బర్గ్‌లో జరిగే ఈ సదస్సుకు జిన్‌పింగ్ హాజరు అవుతారంటూ చైనా విదేశాంగశాఖ అధికారికంగా ప్రకటించింది. భారత ప్రధాని, చైనా అధ్యక్షుడు చివరిసారిగా గతేడాది ఇండోనేషియా బాలిలో జరిగిన జీ20 సదస్సులో మాట్లాడుకున్నారు. అంతకుముందు ఉజ్బెకిస్తాన్‌లో ఒకే వేదికను పంచుకున్నా కనీసం పలకరించుకోలేదు మోదీ-జిన్‌పింగ్. దాంతో, ఇరువురి భేటీపై ఆసక్తి నెలకొంది.

సౌదీ అరేబియా, యూఏఈ వంటి సన్నిహిత మిత్ర దేశాలు బ్రిక్స్‌లో చేరాలని భావిస్తున్న నేపథ్యంలో ప్రధాని మోడీ దక్షిణాఫ్రికా పర్యటన చాలా కీలకమైంది. ఈ ఏడాది బ్రిక్స్ సదస్సులో అంతర్జాతీయ వ్యవహారాలు, పాశ్చాత్త దేశాల అధిపత్యం, భౌగోళిక రాజకీయ శక్తిగా ఎలా ఎదగాలనే అంశాలపై చర్చించనున్నారు. అయితే, భారత్-చైనా మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్న టైమ్‌లో మోదీ-జిన్‌పింగ్ భేటీ ఆసక్తి రేపుతోంది.

మరోవైపు బ్రిక్స్‌లో చేరేందుకు దాదాపు 25 దేశాలు దరఖాస్తు చేసుకున్నాయి. వాస్తవానికి బ్రిక్స్ ఐదు దేశాల సంస్థ.. దీనిని మరింతగా విస్తరించాలా వద్దా అనే దానిపై జోహన్నెస్‌బర్గ్‌లో నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది.

## రాకాసి నర్సును పట్టించిన భారత సంతతి వైద్యుడు

- నవజాత శిశువులను చంపిన నర్సు..



లండన్: ఏడుగురు నవజాత శిశులను చంపిన నర్సును భారత సంతతి డాక్టర్ పోలీసులకు పట్టిచ్చారు. విచారణ జరిపిన కోర్టు చివరకు అమెను దోషిగా నిర్ధారించి జైలు శిక్ష విధించింది. బ్రిటన్‌లోని చెస్టర్‌లో ఈ సంఘటన జరిగింది. భారత సంతతి వైద్యుడు డాక్టర్ రవి జయరామ్ ఉత్తర ఇంగ్లాండ్‌లోని కౌంటెస్ అఫ్ చెస్టర్ హాస్పిటల్‌లో వైద్యుడిగా పని చేస్తున్నారు. ఆయన శిశు వైద్య నిపుణుడు. 2015 జూన్‌లో ఆ హాస్పిటల్‌లో ముగ్గురు నవజాత శిశివులు చనిపోయారు. ఆయనతోసహా పలువురు డాక్టర్లు దీనిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆ తర్వాత కూడా మరో నలుగురు నవజాత శిశువులు మరణించడంపై వారు కలతచెందారు.

కాగా, 2015 జూన్ నుంచి ఏడాది కాలంలో ఏడుగురు నవజాత శిశువులు చనిపోవడంపై డాక్టర్ రవి జయరామ్, ఆ హాస్పిటల్‌కు చెందిన మరి కొంత మంది డాక్టర్లు, నర్సు లూసీ లెట్బీపై అను మానం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో బాధపడు తున్న శిశు వులను అమె చంపుతున్నదని ఆరోపించారు. హాస్పిటల్ యాజమాన్యంతోపాటు నేషనల్ హెల్త్ సర్వీసెస్ (ఎన్‌హెచ్‌ఎస్) దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో 2017 ఏప్రిల్‌లో పోలీస్ అధికారిని అ డాక్టర్లు కలిసేందుకు ఎన్‌హెచ్‌ఎస్ ట్రస్ట్ అనుమతి ఇచ్చింది.

మరోవైపు డాక్టర్లు చెప్పింది విన్న పోలీస్ అధికారి షాకయ్యారు. ఇది చాలా సీరియస్ కేసు అని పది నిమిషాల్లో ఆయన గ్రహించారు. అనంతరం నర్సు లూసీ లెట్బీపై దర్యాప్తు జరిపారు. 2018 జూలైలో అమెను అరెస్ట్ చేశారు. 2020లో ఆ నర్సుపై అభియోగాలు నమోదు చేశారు. ఏడుగురు నవజాత శిశువులను హత్య చేసిన లూసీ లెట్బీ, మరో అరుగురు శిశువులను చంపడానికి ప్రయత్నించినట్లు ఆరోపించారు.

ఈ కేసుపై కోర్టు గత మూడేండ్లుగా విచారణ జరిపింది. శిశువుల రక్తప్రవాహంలోకి గాలి, ఇన్సులిన్‌ను సిరంజి ద్వారా పంపడం, పాలు, ఇతర ద్రవాలను బలవంతంగా అధిక మోతాదులో తాగించడం వంటి క్రూర చర్యల ద్వారా శిశువులను 33 ఏండ్ల లూసీ లెట్బీ చంపినట్లు నిరూపణ అయ్యింది. శుక్రవారం ఆమెను దోషిగా నిర్ధారించిన కోర్టు, జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో అ నర్సు గుట్టును రట్టు చేసిన డాక్టర్ రవి జయరామ్, కోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ఎలుకల్లో మెదడు వయసు తగ్గించే ప్రక్రియ సక్సెస్..

- త్వరలోనే మనుషులకు కూడా!



న్యూయార్క్: మెదడు వయసును తగ్గించే దిశగా అమెరికా, అస్ట్రేలి యా శాస్త్రవేత్తలు పురోగ తి సాధించారు. మెదడు వయసును దశాబ్దాల వరకు తగ్గించే ప్రక్రియలో విజయవంతమయ్యారు. అమెరి కాలోని యూనివర్సిటీ అఫ్ కాలిఫోర్నియా, శాన్ ఫ్రాన్సిస్కో (యూసీఎస్ఎఫ్), యూనివర్సిటీ అఫ్ క్వీన్‌ల్యాండ్స్ శాస్త్రవేత్తలు ఎలుకలపై పరిశోధనలు చేశారు. ఇందుకు గానూ 2 ఏండ్ల ఎలుకలను ఎంచుకున్నారు. ఈ వయసు ఎలుకలు మానవుల 70 ఏండ్లకు సమానం. ఎలుక లు వృద్ధాప్యానికి వాటి రక్తంలో ఓ జన్యువు కారణమని పరిశోధకులు గుర్తించారు. ప్లేట్‌లెట్ ఫ్యాక్టర్ (పీఎఫ్)-4 అనే ప్రొటీన్‌తో మెదడు వయసును తగ్గించ వచ్చని శాస్త్రవే త్తలు తెలుసుకున్నారు. ఎలుకలకు ఈ ప్రొటీన్‌ను అందించారు. దీని ప్రభావంతో వృద్ధాప్యంలో ఉన్న ఎలుకలు మధ్య వయసుకు చేరుకున్నాయి. అదే సమయంలో యువ ఎలుకల మెదడు పనితీరు స్మార్ట్‌గా మారినట్టు పరిశోధకులు గుర్తించారు. ఈ పరిశోధన ఫలితాలు మానవులపై కూడా పని చేస్తాయని శాస్త్ర వేత్తలు విశ్వసిస్తున్నారు.

## మార్కర్ పెన్నును కత్తిగా పొరపడిన మహిళా పోలీస్

- కాల్పుల్లో వ్యక్తి మృతి - పోలీస్ అధికారిణిని సమర్థించిన అధికారులు

వాషింగ్టన్ : ఒక వ్యక్తి చేతిలో మార్కర్ పెన్ను ఉంది. అయితే దానిని కత్తిగా పొరపడిన మహిళా పోలీస్ గన్‌తో కాల్పులు జరుపడంతో అతడు చనిపోయాడు. అమెరికాలోని డెన్వర్ ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. అగస్ట్ 5న నల్లజాతీయుడైన 36 ఏండ్ల బ్రాండన్ కోల్ తన భార్య, కుమారుడిపై గృహ హింసకు పాల్పడినట్లు పొరుగువారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహిళను వీల్‌చైర్ నుంచి అతడు తోసేసినట్లు ఆరోపించారు. కాగా, ఈ సమాచారం అందుకున్న అమెరికా పోలీసులు వెంటనే ఆ ప్రాంతానికి చేరుకున్నారు. వీల్‌చైర్ పక్కన ఒక మహిళ కూర్చొని ఉండటాన్ని గమనించారు. అయితే చేతుల్లో తుపాకులు పట్టుకున్న పోలీసులను చూసిన ఆ మహిళ తన భర్తపై కాల్పులు జరుపవద్దని అరిచింది. ఒక పోలీస్ స్టన్ గన్‌తో కోల్‌ను కొట్టేందుకు ప్రయత్నించాడు. తప్పించుకున్న అతడు అక్కడున్న కారు వద్దకు పారిపోయాడు.

మరోవైపు అ కారు పక్కన ఒక మహిళా పోలీస్ అధికారిణి ఉంది. కోల్ చేతిలో పట్టుకున్న మార్కర్ పెన్నును కత్తిగా అమె భావించింది. ఆ అనుమానంతో నల్లజాతీయుడైన కోల్‌పై గన్‌తో కాల్పులు జరిపింది. దీంతో తీవ్రంగా గాయపడిన అతడు కిందపడిపోయాడు. అతడి చేతి నుంచి పడిన వస్తువును నల్ల



మార్కర్ పెన్నుగా పోలీసులు గుర్తించారు. కోల్‌ను ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు తెలిపారు.

కాగా, మహిళా పోలీస్ అధికారిణి డ్రస్‌కు ఉన్న కెమెరాలో ఈ సంఘటన రికార్డ్ అయ్యింది. ఈ వీడియో క్లిప్‌ను పోలీసులు విడుదల చేశారు. ఆ పరిస్థితిలో నల్లజాతీయుడిపై కాల్పులు జరిపిన మహిళా పోలీస్ అధికారిణి చర్యను ఉన్నతాధికారి సమర్థించారు. అయితే పోలీస్ నిబంధనలను ఆమె ఉల్లంఘించిందా లేదా అన్నదానిపై దర్యాప్తు జరుగుతున్నదని చెప్పారు. దీని ఆధారంగా ఆ మహిళా పోలీస్ అధికారిణి నేరారోపణలు ఎదుర్కొంటారా లేదా అన్నది జిల్లా అటార్నీ నిర్ణయిస్తారని వెల్లడించారు.

## గాల్లో ఉండాల్సిన విమానాలు.. నీటిలో తేలితే ఎలా.?



జర్మనీ : జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తింది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కుండపోతగా కురవడంతో నగరంలోని వీధులన్నీ జలమయ మయ్యాయి. ఆకస్మిక వరదలతో రోడ్లు నదులను తలపించాయి. ఇక దేశంలో ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయమైన ఫ్రాంక్‌ఫర్ట్ ఎయిర్‌పోర్టు స్విమ్మింగ్‌పూల్‌ను తలపిస్తోంది. గంటల వ్యవధిలోనే కురిసిన భారీ వానతో విమానాశ్రయంలో రన్‌వేలను వరద నీరు ముంచెత్తడంతో విమానాలు తేలియాడుతున్నట్లు కన్పిస్తున్నాయి. దీంతో అధికారులు విమాన సర్వీసులను రద్దుచేశారు. ఫ్రాంక్‌ఫర్ట్‌కు వచ్చే విమానాలను ఇతర నగరాలకు మళ్లించారు.

భారీగా వర్షం కురుస్తుండటంతో వేలాది మంది విమానాశ్రయంలోనే చిక్కుకుపోయారు. ఇక టేకాఫ్ అవడానికి సిద్ధమైన లుఫ్తాన్సా విమానం ఒక్కసారిగా వచ్చిన వరదతో నిలిచిపోయింది. దీంతో కొన్నిగంటల పాటు ప్రయాణికులు అందులోనే ఉండిపోయారు. ఇక నగరంలోని రోడ్లన్నీ నీట మునగడంతో వాహనదారుల తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో ఫైర్ ఫైటర్లు రంగంలోకి దిగారు. రోడ్లపై నిలిచిన వర్షపు నీటిని మళ్లిస్తున్నారు. కాగా, మరికొన్ని గంటల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని లోకల్ వెదర్ సర్వీస్ విభాగం వెల్లడించింది. స్వల్ప వ్యవధిలోనే చదరపు మీటర్‌కు 25 నుంచి 40 లీటర్ల వర్షం కురుస్తుందని తెలిపింది.

# దళిత ద్రోహి జగన్






దళితుల అభ్యున్నతికి ఉపయోగపడే
**27 పథకాలు
రద్దు చేసిన జగన్**



కరోనా పీపీఈ కిట్లు అడిగినందుకు
**దళిత డాక్టర్ సుధాకర్‌ను
మానసికంగా వేధించి,** నడిరోడ్డుపై
అవమానించి **ప్రాణాలు తోడిన**
దళిత ద్రోహి జగన్




ఎస్సీలకు చెందాల్సిన
**రూ.28,147 కోట్లను**
**దారి మళ్లించిన జగన్ ప్రభుత్వం**